Email:prajamantalu@gmail.com

www.prajamantalu.com

సంపుటి : 4
సంచిక : 87

ఆదివారం
సెప్టెంబర్,10,2023

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

పేజీలు - 8 వెల - రూ 5 :00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri


## గాలికి ఉచిత ఎరువుల హామీ



### రైతులకు ఇచ్చిన హామీలన్న ఉత్తివే: రేవంత్

హైదరాబాద్,సెప్టెంబర్9:
సీఎం కేసీఆర్‌కు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. కేసీఆర్ ఇచ్చిన ఉచిత ఎరువుల హామీ గాలికి పోయిందన్నారు. రైతులకు ఇచ్చిన అన్ని హామీల లాగే మాట ఇచ్చి వదిలేశారన్నారు. కేసీఆర్ మాట ఇచ్చి నిలబడరని మరోసారి రుజువైందన్నారు. పైసలిచ్చి కొ నుగోలు చేద్దామన్నా ఎరువులు దొరకడం లేదన్నారు. ఎరువుల కోసం రైతులు బారులు తీరారని రేవంత్ పే ర్కొన్నారు. ఎరువుల కోసం రైతులు క్యూ లో చెప్పులు పెట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. సీఎం సొంత జిల్లా లో కూడా ఇదే పరిస్థితి నెలకొందన్నారు.యూరి యా నిల్వలు పెట్టాలనే సోయి ప్రభుత్వానికి లేదన్నారు. ప్రభుత్వం ఎరువులను మార్కెట్‌లో అందుబాటులోకి తీసుకురావాలని రేవంత్ కోరారు.



## విమోచన దినోత్సవానికి కేసీఆర్ కు ఆహ్వానం

హైదరాబాద్, సెప్టెంబర్ 9:
విమోచన దినోత్సవం జరపకుండా రాష్ట్ర ప్రజలను కేసీఆర్ మోసం చేశారని కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 17న కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యక్రమాలను పురస్కరించుకుని కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. నిజాం అరాచక పాలన నుంచి నాటి హైదరాబాద్ సంస్థానం విమోచన సందర్భంగా సెప్టెంబర్ 17న జాతీయ జెండా ఎగరిందన్నారు. చరిత్రలో ప్రతీ ప్రత్యేక ఘట్టానికి ఉత్సాహంగా, పండగగా, వేడుకగా జరుపుకుంటాం.. కానీ తెలంగాణలో గత 75 ఏళ్లుగా తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవాలను అధికారికంగా జరపకపోవడం దురదృ ష్టకరమన్నారు. బీజేపీ గత 25 ఏళ్లుగా అధికారికంగా తెలంగాణ విమోచన ఉత్సవాలను నిర్వహించాలంటూ పోరాటంచేస్తుందని తెలిపారు. కానీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న నాటి కాంగ్రెస్ ప్రభుత్వం, నేటి బీఆర్ఎస్ ప్రభుత్వం.. ఈ ఉత్సవాలను నిర్వహించేందుకు ఆసక్తి చూపడం లేదని అన్నారు.కానీ బీజేపీ ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది.

## అట్టహాసంగా జి20 సదస్సు

# ప్రారంభం

### సదస్సును ప్రారంభించిన ప్రధాని మోడీ
### మొరాకో భూకంప మృతులకు నివాళి
### జీ20 దేశాల కూటమిలో ఆఫ్రికన్ యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం







న్యూఢిల్లీ,సెప్టెంబర్9:
భారత్ తొలిసారిగా అతిథ్యమిస్తున్న జీ-20 శిఖరాగ్ర సదస్సు ఢిల్లీ వేదికగా అట్టహాసంగా ప్రారంభమైంది. ప్రపంచ దేశాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సదస్సు ప్రారంభించారు. తన ప్రసంగంతో మోడీ సదస్సును ప్రారంభించారు. ప్రారంభోపన్యాసంలో మోడీ మొరాకోలో సంభవించిన భూకంపం పై స్పందించారు. మొరాకోలో భూకంపం సంభవించడం చాలా విరాచకరమని ప్రధాని మోడీ అన్నారు. భూకంపంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రకృతి విపత్తులో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం ప్రకటించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో మొరాకోకు భారత్ అండగా ఉంటుందని తెలిపారు. అంతకుముందు జీ-20 సదస్సు జరిగే భారత్ మండపం వద్ద.. ప్రపంచ నేతలకు ప్రధాని మోడీ స్వయంగా స్వాగతం పలికారు. ఆఫ్రికన్ యూనియన్‌కు జీ20 దేశాల కూటమిలో శాశ్వత సభ్యత్వం ఇచ్చినట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం ప్రకటించారు. ప్రపంచంలో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలుగల దేశాలు కలిసి జీ20గా 1999లో ఏర్పాటయ్యాయి. ఆ తర్వాత ఈ కూటమిలో ఇతర దేశాలకు శాశ్వత సభ్యత్వం కల్పించలేదు. జీ20 సమావేశాలు శని, ఆదివారాల్లో న్యూఢిల్లీలోని భారత మండపంలో జరుగుతున్న సంగతి తెలిసిందే. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం మాట్లాడుతూ, అందరితో కలిసి సబ్‌కా సాథ్ అనే భావానికి అనుగుణంగా ఆఫ్రికన్ యూనియన్‌కు జీ20లో శాశ్వత సభ్యత్వం కల్పించాలని భారత దేశం ప్రతిపాదిస్తోందని తెలిపారు. ఈ ప్రతిపాదనను అందరూ అంగీకరిస్తారని నమ్ముతున్నానని చెప్పారు. 'మీ అంగీకారంతో' అని చెప్తూ, జీ20లోకి ఆఫ్రికన్ యూనియన్ ప్రవేశించినట్లు తెలియజేస్తూ, ఆయన ఓ చిన్న సుత్తితో మూడుసార్లు కొట్టారు. 'మనం పని ప్రారంభించే ముందు, శాశ్వత సభ్యునిగా తన స్థానాన్ని స్వీకరించవలసినదిగా ఆఫ్రికన్ యూనియ న్ ప్రెసిడెంట్‌ను ఆహ్వానిస్తున్నాను' అని చెప్పారు. అనంతరం విదేశాంగ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్ ప్రస్తుత ఆఫ్రికన్ యూనియన్ చైర్‌పర్సన్, కొమొరోస్ ప్రెసిడెంట్ అజలి అసొమనిని సాదరంగా ఆయనకు కేటాయించిన ఆసనం వద్దకు తీసుకొచ్చారు. అసొమనిని మోదీ ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని, స్వాగతం పలికారు. ఆఫ్రికన్ యూనియన్ 2002లో ప్రారంభమైంది. దీనిని జీ20లో చేర్చుకోవడం గురించి ప్రస్తుత జీ20 దేశాల నేతల సమావేశం ముసాయిదా ప్రకటనలో చేర్చినట్లు తెలుస్తోంది.



## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

### కాళోజీ అవార్డు కవి జయరాజుకు అందచేత

హైదరాబాద్,సెప్టెంబర్9:
ఉద్యమమే ఊపిరిగా జీవించిన మహనీయుడు, కవి కాళోజీ నారాయణ రావు అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం రవీంద్రభారతిలో నిర్వహించిన కాళోజీ జయంతి వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. కాళోజీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజా కవిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా పని చేశారని చెప్పారు. 1992లో భారత దేశ అత్యున్నత పద్మ విభూషణ్ పురస్కారాన్ని పొందారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం సెప్టెంబర్ 9 వ తేదీన కాళోజీ జయంతని అధికార భాషా దినోత్సవంగా నిర్వహిస్తూ ఆయన సేవలను స్మరించుకుంటూ గౌరవిస్తుందని పేర్కొన్నారు. కొందరు మరణించినా ప్రజల మనస్సులో ఎల్లప్పడూ జీవించే వారు కొందరే ఉంటారని, అందులో కాళోజీ నారాయణ రావు ఒకరని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాళోజీ స్మారక అవార్డు కు ఎంపికైన కవి జయరాజ్‌ను మంత్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెవి రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ టెట్ హాల్‌టికెట్లు

# విడుదల

### అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటు

హైదరాబాద్,సెప్టెంబర్9:
టీఎస్ టెట్ హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. అధికారిక వెబ్ సైట్‌లో హాల్‌టికెట్లను పాఠశాల విద్యాశాఖ అందుబాటులో ఉంచింది. ఈనెల 15న టెట్ పరీక్ష జరుగునుంది. తమ హాల్ టికెట్‌పై ఫోటో రానిపక్షంలో.. పాస్‌పోర్టు సైజు ఫోటో అతికించి, గెజిటెడ్ ఆఫీసర్ చేత సంతకం చేయించాలి. అనంతరం ఆ హాల్ టికెట్‌ను డీఈవోకి సమర్పిస్తే, పరిశీలిం చి పరీక్షకు అనుమతి ఇస్తారు. ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ నంబ ర్, పుట్టిన తేదీ లేదా మొబైల్ నంబర్, పుట్టిన తేదీని నమో దుచేసి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. 15న ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. ఫలితాలను ఈ నెల 27న వెల్లడించనున్నారు. టీఎస్ టెట్-2023 నోటిఫికేష న్ ఆగస్టు 1న విడుదలైన విషయం తెలిసిందే. ఆన్‌లైన్ దర ఖాస్తుల పక్రియ ఆగస్టు 2 నుంచి 16 వరకు జరిగింది. మొ త్తం 2,83,620 అప్లికేషన్లు వచ్చాయని అధికారులు తెలిపారు. టెట్‌కు 20 శాతం వెయిటేజ్ ఉన్న విషయం తెలిసిం దే. మొత్తం 150 మార్కులకు పరీక్ష ఉంటుంది. ఇందులో చైల్డ్ డెవలప్‌మెంట్‌కు 30 మార్కులు, జనరల్ తెలుగు 30 మార్కులు, ఇంగ్లీష్ 30, మిగిలిన స్జబెక్టులకు 60 మార్కుల చొప్పన కేటాయించారు. కాగా, ఉపాధ్యాయ నియామక పరీక్ష డీఎస్సీకి సంబంధించిన నోటిఫికేషన్‌ను ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసింది. మొత్తం 5089 పోస్టులను భర్తీ చేస్తున్నది. దీనికి సంబంధినంచిన ఆన్‌లైన్ దరఖాస్తు పక్రియ సెప్టెంబర్ 20 నుంచి ప్రారంభం కానుంది.

## నింత్రృత్వ పాలనకు

# చెంపపెట్టు...

### ఉప ఎన్నికల ఫలితాలపై సుప్రియా సూలె




ముంబై,సెప్టెంబర్9:
ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు నియంత పాలనను ప్రజలు తిరస్కరించారని నేషనలిస్ట్ కాన్ఫరెన్స్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, లోక్‌సభ సభ్యురాలు సుప్రియా సూలే అన్నారు. ఇటీవల ఆరు రాష్టాల్లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఉప ఎన్నికల్లో నాలుగు స్థానాలను ఎఔఆఎం కూటమి గెలుచుకోవడంపై ఆమె స్పందించారు. ఎఔఆఎం కూటమి పార్టీల అభ్యర్థులకు ఓటేసి గెలిపించిన ప్రజలకు సుప్రియా సూలే కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు దేశంలో ధరల పెరుగుదల, నిరుద్యోగం పెరుగు దలకు వ్యతిరేకంగా ఓటేశారని, బీజేపీ నియంతృత్వ పాలనను తిరస్కరించారని ఆమె వ్యాఖ్యానించారు. అదేవిధంగా మహారాష్ట్రలో కరువు పరిస్థితులు, మరాఠా రిజర్వేషన్‌లపై చర్చించేందుకు తక్షణమే అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని మహా సర్కారును డిమాండ్ చేశారు.

# సీఎం కేసీఆర్ దూరదృష్టితోనే తెలంగాణ అభివృద్ధి

### మౌళిక వసతుల కల్పనతోనే రియల్ బూమ్
### రియల్ సదస్సులో ఐటీ మంత్రి కేటీఆర్



హైదరాబాద్,సెప్టెంబర్9 :
హైదరాబాద్‌లో పెరుగుతున్న భూముల ధరలు, జరుగుతున్న అభివృద్ధి కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందని ఐటీ మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రత్యేకించి హైదరాబాద్‌లో రియల్ అభివృద్ధి అన్నది ఇక్కడ మౌళిక వసతుల కల్పన వల్లనే జరిగిందని అన్నారు. ఏ నగరమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే మౌలిక వసతుల మీద ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో సమష్టిగా, బ్యాలెన్సింగ్‌గా పట్టణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన టైమ్స్ ఆఫ్ ఇండియా, టైమ్స్ మెగా ప్రాపర్టీ ఎక్స్ పో-2023ని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. రాజధాని నగరానికి ఏ రంగంలో పెట్టుబడులు రావాలన్నా.. శాంతి భద్రతలు చక్కగా ఉండాలన్నారు.
గతంలో ఏ పండుగొచ్చినా హైదరాబాద్‌లో వారం రోజుల పాటు కర్ఫ్యూ ఉండేదని, అయితే తెలంగాణ వచ్చిన తర్వాత అలాంటి పరిస్థితి ఇప్పటివరకు రాలేదని చెప్పారు.
రియల్ ఎస్టేట్ రంగం హైదరాబా ద్‌కే పరిమితం కాలేదు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పెరిగిందని వెల్లడించారు. సాగునీరు, తాగునీరు, వ్యవసాయ రంగం, పరిశ్రమలు, విద్యుత్.. ఇలా అన్ని రంగాలపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం ముందు చూపుతో దృష్టి సారించిందన్నారు.

# బిజెపితో సాధ్యం కాదనే .. తప్పుకుంటున్న "కటకం"

### కేంద్ర నాయకత్వంపై విమర్శల అస్త్రం – జిల్లాలో బిజెపి శ్రేణుల్లో అంతర్మాదనం

## తెలంగాణ అమరుల ఆశయ సాధన కమిటీతో ముందుకు

(అల్లే రమేష్)
సిరిసిల్ల సెప్టెంబర్ 09 (ప్రజా మంటలు): రాజకీయాల్లో సుదీర్ఘమైన అనుభవం ఉన్న నేతగా ఆయనకు పేరు ఉంది. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసిన కటకం మృత్యుంజయం భారతీయ జనతా పార్టీతో తన ప్రయాణం కొనసాగించారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న నియంతృత్వం అడ్డుకునే శక్తి కేవలం కేంద్రంలోని భారతీయ జనతా పార్టీకి ఉందని తరచూ చెబుతూ వచ్చేవారు. కేసీఆర్ అవినీతి పాలనకు అడ్డుకట్ట వేస్తామంటూ తీవ్ర విమర్శలు చేసిన విషయం తెలిసిందే. రాజన్న సిరిసిల్ల జిల్లాలో బిజెపి శ్రేణులకు పెద్దదిక్కుగా ఉన్న కటకం మృత్యుంజయం ఇదే జిల్లాలోని గంభీరావుపేట మండల కేంద్రానికి చెందినవాడు. ఒక దశలో సిరిసిల్ల జిల్లా నుండి బిఆర్ఎస్ ప్రభుత్వం తీరుపై నేరుగా సీఎం కేసీఆర్ పైనే విమర్శల అస్త్రం విసిరి బిజెపి శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాడని ఆ పార్టీ నాయకులు చెబుతుంటారు. సిరిసిల్ల నియోజకవర్గం నుండి మంత్రి కేటీఆర్ పై పోటీలో ఉంటారంటూ ఒకవైపు ప్రచారం జరుగుతున్న క్రమంలోని ఆయన పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయడం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.
బిజెపి కేంద్ర నాయకత్వంపై వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న కెసిఆర్ అవినీతి పాలన అడ్డుకునే శక్తి భారతీయ జనతా పార్టీకి లేదని నేరుగా విమర్శలు కురిపించారు. ప్రధాని మోడీ తో సహా ఎంతో మంది కేంద్ర మంత్రులు రాష్ట్రంలో అవినీతి జరుగుతున్న తీరుపై మండిపడ్డారని గుర్తు చేశారు. కెసిఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత రేపో మాపో జైలుకు పోతుందంటూ ప్రచారం చేసిన కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో వెనక్కి తగ్గడం వెనుక ఆంతర్యం అర్థం కాకుండా పోయినట్టు మాట్లాడడం గమనార్హం. బండి సంజయ్ ని రాష్ట్ర అధ్యక్షునిగా మార్పు చేయడం బిజెపి శ్రేణులు అసహనాన్ని నింపిన విషయం తెలిసిందే. ఇప్పుడు బిజెపి సీనియర్ నాయకులు కటకం మృత్యుంజయం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తూచేసిన విమర్శలపై బిజెపి నాయకత్వం ఎలా స్పందిస్తుందన్నది పక్కన పెడితే జిల్లాలోని బిజెపి శ్రేణుల్లో మాత్రం తీవ్రంగా ప్రభావం చూపే అవకాశం కనిపిస్తుంది. నిరాశ నుంచి ఇప్పుడిప్పుడే బయటపడుతున్న బిజెపికి ఇది కోలుకోలేని దిబ్బనని రాజకీయ పరిశీలకులు చెపుతున్న మాట. కటకం మృత్యుంజయం తెలంగాణ అమరవీరుల ఆశయ సాధన కమిటీ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా కెసిఆర్ చేస్తున్న అక్రమాలపై నిరసన గళం వినిపించేందుకు కొంతకాలంగా సీరియస్ గానే ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇటీవల సిరిసిల్లలో అమరవీరుల ఆశయ సాధన కమిటీ జిల్లా బాధ్యులుగా బిజెపి సీనియర్ నాయకులు గరిపెల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో మీడియా సమా వేశంలో మాట్లాడిన విషయం తెలిసిందే. అకస్మాత్తుగా కటకం మృత్యుంజయ రాజీనామా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏ మలుపు తీసుకుంటుందో వేచి చూడవలసి ఉంది.



## ప్రజానాడి



## కరెంట్ షాక్ తో రైతు మృతి

తరిగొప్పుల సెప్టెంబరు 09 (ప్రజామంటలు):
ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.... మండలం లోని అబ్దుల్ నాగారం గ్రామానికి చెందిన భాష బోయిన రాజు (45) రోజువారిగానే వ్యవసాయ పనుల నిమిత్తం పొలం వద్దకు వెళ్లాడు. పత్తి చేనులో గుంటుక తోలుదామని ఇనుప గుంటుకను పత్తి చేను వద్దకి తీసుకెళ్తుండగా ప్రమాదవశాత్తు ఇనుప గుంటుక విద్యుత్ ట్రాన్స్ఫారం కు తగలడంతో రాజు మృతి చెందాడు. రాజు కుమారుడు సూర్య తేజ తండ్రికి పొలం వద్దకు టిఫిన్ తీసుకెళ్లగా తండ్రి



ఇనుప గుంటుకపై పడి ఉండడాన్ని గమనించి సూర్యతేజ కేకలు వేయడంతో స్థానికులు సంఘటన స్థలానికి వచ్చి చూడగా రాజు మృతి చెంది ఉన్నాడు. భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవ పరీక్ష నిర్వహించి శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు, కూతురు కలరు.

## పాలకుల నిర్లక్ష్యంతోనే బస్తీల వెనుకబాటు
### టీపీసీసీ జనరల్ సెక్రటరీ కోట నీలిమ



సికింద్రాబాద్, సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):
పాలకుల నిర్లక్ష్యం తోనే అభివృద్ధి జరగడం లేదని, బస్తీలలో అనేక సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నాయని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోటా నీలిమ అన్నారు. బన్సీలాల్ పేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ను ఆమె శనివారం రాత్రి ప్రారంభించారు. ఎంతో ఘనచరిత్ర గల బన్సీలాల్ పేట వాసులకు పాలకులు అందుబాటులో ఉండడం లేదని ఆరోపించారు. ప్రజలకు అందుబాటులో ఉండేందుకే తాను పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. నగరంలోని ఎస్సీ డివిజన్ అయినా ఇక్కడ అనుకున్నా అభివృద్ధి జరగలేదని అన్నారు. దళిత, గిరిజనులను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కూడా వారిని పూర్తిగా విస్మరిస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని అప్పుడు డివిజన్ అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఉంటుందని ప్రకటించారు. ఈ సందర్భంగా సుమారుగా 30 మంది మహిళలు కోట నీలిమ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లం రమేష్, శ్యామ్, శ్రీహరి, చిరంజీవి, జీ ఎల్ రమేష్, చంద్రశేఖర్, నస్రిన్ బేగం పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో కమిటీలో దీపక్ జాన్ కు చోటు

సికింద్రాబాద్ సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో కమిటీలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఆలిండియా కాంగ్రెస్ కమిటీ డేటా, టెక్నాలజీ నేషనల్ కో ఆర్డినేటర్ దీపక్ జాన్ కు కీలక పదవి దక్కింది. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. తనపై విశ్వాసంతో మేనిఫెస్టో మెంబర్ పదవిని ఇచ్చిన పార్టీ అగ్రనాయకులకు దీపక్ జాన్ కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా, ప్రజా సమస్యలే ఏజెండాగా మేనిఫెస్టో తయారీలో తాను చిత్తశుద్ధితో పార్టీ బాధ్యతలను నిర్వహిస్తానని దీపక్ జాన్ మీడియాతో మాట్లాడుతూపేర్కొన్నారు. దీపక్ జాన్ కు కీలక పదవి రావడంతో ఆయన అనుచరులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు.

## ఓటు హక్కు నమోదుపై కళాజాత కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం




జగిత్యాల సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):
జిల్లా కేంద్రంలో న్యూ బస్టాండ్ ఏరియాలో బస్టాండ్ ఆవరణలో 18 సంవత్సరాలు నిండిన యువత యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ప్రత్యేక కార్యక్రమాన్ని సడన్ సర్ప్రైజ్ ప్లాస్మా ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగాతెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజలు ఓటు హక్కు పొందడం కొరకు తేదీ 19 .9 2023 చివరి తేదీగా ఉన్నదని కళాజాత కార్యక్రమం పాటల రూపంలో తెలుపనైనది. కావున ప్రజలందరూ ఓటు హక్కును నమోదు చేసుకొని వచ్చే ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారి లక్ష్మీనారాయణ, సాంస్కృతిక సారథి జిల్లా కోఆర్డినేటర్ రాగుల పరుశురామ్ గౌడ్, మహిపాల్, రాజేందర్ పోచయ్య, అశోక్ పాల్గొన్నారు.

## ఆంధ్రలో ప్రజాస్వామ్యం అపహాస్యం అయింది
### - టీడీపీ నేత మహంకాళి రాజన్న ధ్వజం



జగిత్యాల సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):
తెలుగు దేశం పార్టీ అధినేత, ఎపి మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ తో ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్యం అపహాస్యం అయ్యిందని జగిత్యాల నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ మహంకాళి రాజన్న అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని స్థానిక తహసీల్ చౌరస్తా వద్ద ఎపి సీఎం జగన్ మోహన్ రెడ్డిని దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఈ సందర్భంగా వారూ మాట్లాడుతూ దేశ చరిత్రలో ఇది ఒక దుర్దినం అని, ప్రజాస్వామ్యం కే నేడు బ్లాక్ డే గా అయన అభివర్ణించారు. ఓరుగంటి భార్గవ్ రాం, సంబరి సంతోష్, కందుకూరి తిరుపతి, సామ నారాయణ రెడ్డి, గడ్డం భాస్కర్ రెడ్డి , మారం పెల్లి సాయిలు, నాయిని రాజేందర్ గౌడ్, బొల్లారపు రాజేశం, ఉప్పల రామ కిష్టయ్య, చెట్ పెల్లి రాజనర్సయ్య, ముంజల నరేష్ గౌడ్, కొండా శ్రీధర్, బత్తుల కొండయ్య, నక్క లక్ష్మణ్, ఆవుల రాయుడు, స్వర్గం వెంకటేష్, రమేష్, మగ్గిడి గంగాధర్, అఖిల్, జున్ను మల్లయ్య, అక్కినపెల్లి కాశినాథం, కోలుగురి ప్రసాద్ రావు తదితరులు ఉన్నారు.

## తెలుగు భాష అభ్యసనాభివృద్ధి సమితి ఆధ్వర్యంలో తెలుగు భాష దినోత్సవం, కాళోజి జయంతి వేడుకలు



జగిత్యాల సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):
పట్టణములోని ఎల్ఎల్ గార్డెన్స్ లో తెలుగు భాషా అభ్యసనాభివృద్ధి సమితి జగిత్యాల వారి ఆధ్వర్యంలో ప్రజా కవి,పద్మ విభూషణ్ కాళోజీ జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనీ, లాంగ్వేజ్ లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ఫోరమ్ ఫర్ తెలుగు (లిఫ్ట్) బ్రోచర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ ఛైర్మెన్ దావా వసంత. ఈ కార్యక్రమంలో తెలుగు భాషా అభ్యసనాభివృద్ధి సమితి సభ్యులు, కౌన్సిలర్ రాజ్ కుమార్, చందా పృథ్వి, రాకేష్, తదితరులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో కాలోజి నారాయణరావు పేరు మీద హెల్త్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కాళోజి జయంతిని పురస్కరించుకొని కవులను సన్మానించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన ఉన్న తెలుగులో సైతం పాఠ్యపుస్తకాల ముద్రణ జరిపారని పేర్కొన్నారు. తెలుగు భాష తల్లిపాల వంటిదని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లలకు తెలుగు భాషా ప్రాధాన్యం తెలుగు సంస్కృతిని తెలియజేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు.

## కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ మెంబర్‌గా మర్రి ఆదిత్య రెడ్డి

సికింద్రాబాద్ సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):
ఎంసీఆర్ఎఫ్ ఛైర్మన్, టీపీసీసీ సభ్యులు మర్రి ఆదిత్య రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో కీలక పదవీ దక్కింది. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీని నియమించింది. ఈ కమిటీలో మర్రి ఆదిత్య రెడ్డిని మెంబర్‌గా చేర్చింది. ఈ కమిటీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, అభిప్రాయాలకు అనుగుణంగా మేనిఫెస్టో రూపొందించడంలో కీలక పాత్ర పోషించనుంది. ఈ సందర్భంగా మర్రి ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ.... పార్టీ అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచేలా విధివిధానాలు రూపొందిస్తామని పేర్కొన్నారు. పార్టీలో గౌరవప్రదమైన పదవీ అప్పగించినందుకు అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సనత్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.



## పోషక బియ్యం పంపిణీతో.. అక్రమాలకు అడ్డుకట్ట పడేనా

ధరూరు:తెల్లరేషన్ కార్డు కలిగిన వారికి పోషకాలు మిళితం చేసిన బలవర్ధక బియ్యం (ఫోర్టిఫైడ్) పంపిణీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఉత్తర్వులు రావటంతో ఉమ్మడి జిల్లాలో కోటా కింద బియ్యం సరఫరాకు పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు చేసుకుంటోంది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 9,35,592 తెల్లరేషన్ కార్డులున్న లబ్ధిదారులకు ఈ బియ్యం అందనున్నాయి. మార్చి నెలలో పంపిణీ చేయగా రేషన్ డీలర్ల వద్ద మిగిలిన బియ్యం వెనక్కి రప్పించాలని కమిషనర్ ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. వాటిని రేషన్ డీలర్లు పౌరసరఫరాల శాఖకు తిప్పి పంపాల్సి ఉంటుంది. అధికారులతో ఒప్పందం : గతంలో చౌకదుకాణాల నుంచి బియ్యం పొందిన లబ్ధిదారుల్లో చాలా మంది వాటిని వ్యాపారులకు విక్రయించేవారు. కొన్నిచోట్ల లబ్ధిదారు వేలిముద్ర నమోదు చేసి రాగానే డీలర్లు బయటికి తరలించిన సందర్భాలున్నాయి.

## సంకేపల్లి నాగేంద్రశర్మకు డా. దారం నాగభూషణం
# చరిత్ర స్మారక పురస్కార ప్రదానం

కరీంనగర్, సెప్టెంబర్ 09 (ప్రజా మంటలు) : ప్రముఖ చరిత్ర కారులు, రచయిత సంకేపల్లి నాగేంద్రశర్మకు ఫిల్మ్ భవన్ లో జరిగిన సమైక్య సాహితీ పురస్కారాల ప్రదాన కార్యక్రమంలో ప్రముఖ చరిత్రకారులు, పురావస్తువుల సేకర్త, దారం సుశీలా స్మాకర మ్యూజియం నిర్వాహకులైన డా. దారం నాగభూషణం స్మారక పురస్కారాన్ని వీరి కుమారులు, పముఖ వైద్యులు డా. రఘురామన్ అందజేశారు. డా. దారం నాగభూషణం తొలి పురస్కారాన్ని గతంలో ప్రముఖ చరిత్రకారులు, ధర్మపురి ప్రాచ్య కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డా. ఎస్. జైకిషన్‌కు అందజేశారు. డా. దారం నాగభూషణం 1925లో జన్మించి, 2017లో పరమ పదించారు. వీరు కరింనగర్ లో క్షయ వ్యాధి నిపుణులుగా సుమారు 65 సంవత్సరాల పాటు పనిచేశారు. అంతేకాక ప్రవృత్తిగా మ్యూజియానికి చెందిన పురాతత్వ వస్తువులను సేకరిస్తుండేడివారు. వాటితో కరింనగర్‌లోని సిరిపురం కాలనీలో ఒక మ్యూజియాన్ని ఏర్పాటు చేశారు. వీరు ఎన్నెన్నో పురస్కారాలు, పురావస్తు ప్రదర్శనలు చేసి, తెలంగాణాలో మరో సాలార్ జంగ్‌గా కీర్తి గడించారు. వీరు కేంద్ర ప్రభుత్వం నుండి వయోశ్రేష్ట పురస్కారాన్ని అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ కుమార్ ముఖర్జీ చేతుల మీదుగా అందుకొన్నారు. వీరు కరింనగర్ లోని తన ఆసుపత్రిలో అతి తక్కువ ఫీజుతో పేద ప్రజలకు నిజాయితీగా చికిత్స చేసేడి వారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లానే కాక, పొరుగున ఉన్న ఆదిలాబాద్ జిల్లా నుండి రోగులు వచ్చి వెడుతుండేడి వారు. తపాలా బిళ్ళలు,పోస్టల్ కార్డులు,కరెన్సీనోట్లు,నాణాలు, ఇత్తడితో తయారు చేసిన అలంకృత వస్తువులు మొదలగు వాటిని వీరు ఎంతో కష్టపడి, ఇష్టపడి సేకరించారు. వీరి పేరిట నెలకొల్పిన పురస్కారాన్ని ప్రముఖ చరిత్ర పరిశోధకులు, బహు గ్రంథకర్త సంకేపల్లి నాగేంద్ర శర్మకు దారం పురస్కారాన్ని వారి కుమారులు,ప్రముఖ వైద్యులు డా. రఘురామన్ గారు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమైక్య సాహితీ



అధ్యక్ష కార్యదర్శులు మాడిశెట్టి గోపాల్, కెఎస్. అనంతాచార్య, ప్రముఖ సాహితీ వేత్త డా.గండ్ర లక్ష్మణరావు, పెద్దపల్లి జిల్లా అదనపు పాలనాధికారి జివి.శ్యాంప్రసాద్ లాల్, ప్రముఖ నాట్యాచార్యులు కళాక్రిష్ణ, ఫిల్మ భవన్ అధ్యక్షులు పొన్నం రవిచంద్ర, సీనియర్ జర్నలిస్ట్ రావికంటి శ్రీనివాస్, పద్యకవి కొల్చారం ప్రకాశ్ రావు శర్మ, రాపోలు రంగయ్య, ముఖ్య అతిథి డా.నలిమెల భాస్కర్, సాహితీ గౌతమి అధ్యక్షులు నంది శ్రీనివాస్, సలహాదారులు గాజుల రవీందర్, గాయకులు కెబి.శర్మతో పాటు సీనియర్ జర్నలిస్ట్ పిఎస్. రవీంద్ర, సాహిత్యకారులు డా.సబ్బని లక్ష్మీనారాయణ, డా.బొద్దుల లక్ష్మయ్య, డా.వైరాగ్యం ప్రభాకర్, ఉప్పుల రామేశం తదితరులు పాల్గొనారు.

## నిబంధనలకు విరుద్ధంగా ఒండ్రుమట్టి తరలింపు

మహబూబ్‌నగర్ : పెద్ద చెరువు ఒండ్రుమట్టితో దందా జోరుగా సాగుతోంది. రైతులకు ఉచితంగా మట్టి ఇస్తున్నామని చెబుతూ ఇట్టుక బట్టీలకు, కర్వేన ప్రాజెక్టుకు తరలిస్తున్నారు. కొన్ని రోజులుగా టిప్పర్లు, ఎక్సవేటర్లు పెట్టి యథేచ్ఛగా ఒండ్రును తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రతి రోజు మొత్తం 40 టిప్పర్లలో 9,600 క్యూబిక్ మీటర్ల నల్లమట్టి తరలుతోంది. బయట మార్కెట్‌లో క్యూబిక్ మీటర్ మట్టి ధర రూ.వెయ్యి పలుకుతోంది. ఈ లెక్కన నిత్యం రూ.లక్షల్లో గుత్తేదారులు సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు మాత్రం రైతులకు ఉచితంగా ఒండ్రుమట్టి ఇస్తున్నట్లు చెబుతున్నా ఎక్కడా కూడా అందుతున్న దాఖలాలు కనిపించడం లేదు. అధికారుల కళ్లెదుటే ఈ దందా సాగుతున్నా.. ఒక్కరు కూడా పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధానంగా వీటిని పర్యవేక్షించాల్సిన జలవనరులశాఖ చూసీచూడనట్లు వ్యవహరిస్తుం డడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.సీనరేజీ ఛార్జీలు ఎక్కడ.. : సాధారణంగా చెరువుల నుంచి ఒండ్రుమట్టిని వ్యాపారులకు తరలించాలంటే జలవనరుల శాఖ అనుమతి తప్పని సరిగా ఉండాలి. ప్రైవేటు వ్యాపారులకు ఈ మట్టిని తరలిస్తే సీనరేజీ ఛార్జీలు వసూలు చేయాలి. ఈ చెరువు నుంచి ఎక్కడికి నల్లమట్టిని తరలించాలి? ఏ వాహనంలో తరలిస్తున్నారు? దూరం ఎంత ఉంటుంది? చెరువులో ఎంత లోతు మేర ఒండ్రును తవ్వాలి? ఎన్ని క్యూబిక్ మీటర్ల లోతు వరకు తీయాలి? ఇవన్నీ మట్టిని అనుమతిచ్చే పత్రాల్లో ఉండాలి. ఇవేమీ లేకుండానే ప్రాజెక్టులు, ఇటుక బట్టీలకు నల్లమట్టి తరలుతోంది. చెరువును ఇష్టారాజ్యంగా తవ్వి మట్టిని తరలిస్తే భవిష్యత్తులో ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పూర్తిగా పడిపోతాయి. ప్రస్తుతం పెద్ద చెరువు అభివృద్ధి పనులు సాగుతున్నాయి. అభివృద్ధి పేరుతో ఇష్టారాజ్యంగా తవ్వుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే ఈ చెరువును కుదించి కట్ట నిర్మాణం చేపడుతున్నారు. ఇక్కడ జరిగే అభివృద్ధి పనులకు ఈ ఒండ్రు ను ఉపయోగించుకోవచ్చు.



కానీ కొందరు నేతల జోక్యం ఉంటుండటంతో వ్యాపారులకు ఈ మట్టిని విక్రయిస్తున్నా.. అధికారులు సైతం మౌనంగానే ఉంటున్నారు. చెరువు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఇక్కడి నుంచి తీసిన ఒండ్రును రైతులకు ఉచితంగా ఇస్తున్నాం. ఇటుక బట్టీలకు పోతున్న విషయం తెలియదు. తీసిన ఒండ్రుమట్టిని పట్టణ శివారులోని డంపింగ్‌యార్డుకు తరలించి అక్కడ ఉంచాలని చెప్పాం. దీనిపై పూర్తి స్థాయిలో వివరాలు తెలుసుకుని చర్యలు తీసుకుంటాం. పెద్ద చెరువు నుంచి తీసిన ఒండ్రు మట్టిని పిల్లలమర్రి సమీపంలోని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. చెరువు నుంచి మహబూబ్‌నగర్ ప్రధాన రహదారి మీదుగా మెట్టుగడ్డ నుంచి పిల్లలమర్రికి టిప్పర్లు వెళ్తుండడంతో స్థానికులు ఆందోళన చేస్తున్నారు. రెండు రోజులుగా పిల్లలమర్రి రోడ్డులో ఉంటే స్థానికులు టిప్పర్లను ఆపి తమ నిరసన వ్యక్తం చేశారు. టిప్పర్లలో ఒండ్రు మట్టిని తరలిస్తుంటే దుమ్ము మొత్తం వ్యాపిస్తోంది. రోడ్లపైన టిప్పర్ల వెనుక వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 24 గంటలు టిప్పర్లు తిరుగుతుండటంతో రోడ్డు కూడా ధ్వంసమయ్యే పరిస్థితి వచ్చింది. కర్వెన ప్రాజెక్టుకు కూడా ఐదారు వాహనాల్లో మట్టి తరలుతోంది.

## నిబంధనలకు నీళ్లు.. అక్రమ నిర్మాణాలు



నిర్మల్ :జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత వ్యాపార, వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతోంది. పల్లె ప్రజలు పట్నం'దారి' పట్టడంతో ఇళ్ల నిర్మాణాలు జోరందుకున్నాయి. భవన నిర్మాణ అనుమతి విషయంలో ప్ర భుత్వం టీఎస్–బీపాస్ అమలులోకి తీసుకొచ్చినా.. అందుకు విరుద్ధంగా కొనసాగుతున్నాయి. ఫిర్యాదులు వచ్చిన వాటిపై దృష్టి సారిస్తున్న 'పుర' అధికారులు మిగతా వాటిని పట్టించుకోవడం లేదు. ఇళ్ల అనుమతుల పరిశీలనకు వెళ్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు ఉండటంతో ఈ అనుమతి లేని నిర్మాణాలు జోరందుకున్నాయి. ఇంటి నిర్మాణ అనుమతుల నిబంధనలు కఠినతరం చేయ డంతో కొంతమంది అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నట్లు స్పష్టమవుతోంది. నిర్మాణ అనుమతులు ఆన్‌లైన్ చేయడంతో చాలా మంది దరఖాస్తులు చేసుకునేందుకు ముందుకురావడం లేదు. ఆదర్శ నగర్, సోఫినగర్, రాంనగర్, అస్రానగర్, గాయత్రినగర్, ప్రియదర్శిని నగర్,శాస్త్రినగర్, విద్యానగర్, శాంతినగర్, తదితర ప్రాంతాల్లో నిబంధనలకు తూట్లు పొడుస్తూ అడ్డగోలు నిర్మాణాలు చేస్తున్నారు. పట్టణ ప్రణాళికకు విరుద్ధంగా నిర్మిస్తున్నా అధికారులు చూస్తూ ఉండిపోవడం గమనార్హం. నిబంధనల ప్రకారం వందగజాల స్థలంలో నిర్మిస్తే పదిశాతం స్థలం మున్సి పాల్టీకి కేటాయించాలి. భవనాలకు సెట్‌బ్యాక్ ఎక్కడా అమలవుతున్న దాఖలాలు లేవు. పట్టణాల్లో దుకాణ సముదాయాలన్నీ సెట్‌బ్యాక్ (ముందు కొంతస్థలం) లేకుండానే నిర్మిస్తున్నారు. భవనానికీ భవనానికి మధ్య మీటరు నుంచి మీటరున్నర వరకు ఖాళీస్థలం వదలాల్సి ఉండగా ఎవరూ దీనిని పాటించడం లేదు. బహుళ అంతస్తుల విషయంలోనూ జిల్లా ఏర్పడకముందు కేవలం పదిలోపు ఉంటే ఇప్పుడు 50కి పైగా ఉన్నాయి. 'పుర' అధికారుల లెక్కల ప్రకారం 35 వాటికి అనుమతులు ఉండగా.. మిగతావి అనుమతులకు దరఖాస్తులు చేసుకున్నవే అయినా వాటి నిర్మాణాలు జరిగాయి. భవనం చుట్టూ అగ్నిమాపక వాహనం వెళ్లడానికి వీలుగా వీటిని నిర్మించాల్సి ఉన్నా.. ఇక్కడున్న వాటిల్లో ఖాళీ స్థలం వదలకపోవడంతో అగ్నిమాపక వాహనం వెళ్లదు. చాలా ప్రాంతాల్లో నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్లకు వెళ్లే రహదారులపై ఒక ట్రాక్టరు వస్తే మరొకటి వెళ్లలేని పరిస్థితి. కొంతమంది స్థిరాస్తి వ్యాపారులు తప్పుడు ధ్రువపత్రాలతో అనుమతులు తెచ్చుకున్నా అడ్డుకోవాల్సిన స్థానిక ప్రజాప్రతినిధులు, 'పుర' అధికారులు పట్టించుకోవడంలేదు. పట్టణ శివారు ప్రాంతంలో అధికార పార్టీకి చెందిన ఓ నేత బహుళ అంతస్తుల నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా చేపడ్తున్న విషయం అధికారులకు తెలిసినా ఆ నిర్మాణం రాజకీయ నేతది కావడంతో మిన్నకుండిపోయారు. మంచిర్యాలరోడ్‌లో రెండు బహుళ అంతస్తుల నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా చేపట్టినట్లు అధికారులు గుర్తించినా వాటిపైతీసుకోలే దు. నాలుగు అంతస్తుల వరకు అనుమతులు పొంది వేశారు. ప్రియ దర్శినినగర్, ఈద్గాం, ఆదర్శనగర్, దివ్యనగర్, శాంతిన గర్, విద్యా నగర్, మంజులాపూర్, విజయనగర్ కాలనీ, తదితర ప్రాంతా ల్లోనూ అనుమతులుతీరు ఉంటే నిర్మాణాలు మరో తీరు చేపట్టారు.

## సౌకర్యాలపై శీతకన్ను

కరీంనగర్ :జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం నిత్యం అనేక మంది వస్తుంటారు. వీరి ద్వారా ఆర్టీఏకు లక్షలాది రూపాయల ఆదాయం వస్తుంది. అలాంటి చోట సరైన సౌకర్యాలు లేక వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడకు వచ్చే వాహనదారులు సమస్యలతో సతమతమవుతున్నారు. గదులు లేక చెట్ల కింద ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తున్నారు. ఆ ప్రాంతంలో తాగునీటి సౌకర్యం కూడా కల్పించడం లేదని వాహనదారులు అంటున్నారు. దాహం వేస్తే కార్యాలయంలోకిగానీ రోడ్డుమీదకు గానీ వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విధి నిర్వహణలో ఉండే ఎంవీఐ, ఏఎంవీఐ, ఇతర సిబ్బంది కూడా చెట్ల కింది నుంచే విధులు నిర్వహిస్తున్నారు. ఆర్టీఏ ఆవరణలో ఏర్పాటు చేసిన శీతల జలయంత్రం కూడా నిరుపయోగం ఉంటుంది. కార్యాలయం ఆవరణలో మూత్రశాలలు లేక అక్కడికి వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళల పరిస్థితి చెప్పనవసరంలేదు. చోదక పరీక్ష కోసం సిద్ధం చేసిన ట్రాక్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాకపోవడంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మట్టి ట్రాక్ పైనే తూతూమంత్రంగా నిర్వహిస్తున్నారు.



హైదరాబాద్ ఆర్టీసి కళాభవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జిల్లా బ్లాక్, మండల అధ్యక్షుల శిక్షణా శిబిరంలో పాల్గొన్న జనగామ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, నర్మెట మండలం అధ్యక్షులు జంగిటి అంజయ్య, చేర్యాల మండల అధ్యక్షులు ఆది శ్రీనివాస్, చేర్యాల పట్టణ అధ్యక్షులు చిరంజీవులు, తరిగొప్పుల మండల అధ్యక్షుడు సంపత్, జనగామ మండల అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డి, బచ్చన్నపేట మండల అధ్యక్షుడు వంగ వెంకట్ రెడ్డి.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ప్రజాకవి కాళోజీ జయంతి



**జనగామ సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):**
ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్ర గ్రంథాలయం జనగాం లో సంస్థ చైర్మన్ ఎడవెల్లి క్రిష్ణా రెడ్డి కాళోజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ఎమర్జెన్సీ కాలం నుండి తెలంగాణ ఉద్యమంలో తన రచనల ద్వారా ఉద్యమ స్పూర్తి కలిగించిన వ్యక్తి ప్రజా కవి కాళోజి నారాయణరావు అని గుర్తు చేశారు. యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరడం జరిగిందని, తన సాహిత్యంలో తెలంగాణ యాస, భాషల ఔనిత్యన్ని ప్రపంచానికి చాటి చెప్పిన తెలంగాణ వైతాళికుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సాహితి సంపాదకులు అడ్వకేట్ కర్ర ఎల్లారెడ్డి, బిక్షపతి, గ్రంథ పాలకుడు రాంచందర్ నాయక్, గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను గాలికొదిలేసిన మంత్రులు కేటీఆర్, తలసాని మాజీ మంత్రి, బీజేపీ నేత మర్రి శశిధర్ రెడ్డి ధ్వజం 15 రోజులుగా మెయిన్ రోడ్డుపై మురుగునీరు ఇదేనా విశ్వనగరం



**సనత్ నగర్ సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):**
ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పనలో ఘనత వహించిన రాష్ట్ర మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ లు విఫలమయ్యారని, కేవలం స్వంత ప్రయోజనాలపైనే మంత్రులు దృష్టిపెట్టారని మాజీ మంత్రి, బీజేపీ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి ఆరోపించారు. శనివారం బన్సీలాల్ పేట డివిజన్ న్యూ బోయిగూడ లో ఆయన పర్యటించారు. శ్రీఉప్పులమ్మ దేవాలయం నుంచి మేకల మండి వరకు ప్రధాన రహదారిపై గత 15 రోజులుగా డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతుందంటూ స్థానికులు మాజీ మంత్రి మర్రికి ఫోన్ లో సమాచారం ఇవ్వగా, ఆయన స్పందించి బోయిగూడ కు వచ్చారు. మెయిన్ రోడ్డుపై పొంగుతున్న డ్రైనేజీ ని చూసిన ఆయన వెంటనే జలమండలి డీజీఎం బ్రహ్మారెడ్డికి ఫోన్ లో ఫిర్యాదుచేశారు. తాను కొత్తగా వచ్చానని, త్వరలో సమస్య పరిష్కారిస్తానని డీజీఎం సమాధానం ఇచ్చారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారిస్తానని మర్రి స్థానికులకు హామినిచ్చారు. జీహెచ్ఎమ్సీ, జలమండలి పరస్పర సమన్వయ లోపంతో ఇలాంటి దుస్తితి ఏర్పడిందన్నారు. వర్షపు నీటి పైపులైన్ ను డ్రైనేజీలో కలిపారని స్థానికులు తెలిపారు. మున్సిపల్ మంత్రి కేటీఆర్ ప్రజాసమస్యలను గాలికొదిలేసి, అందమైన ఊహల్లో విహారిస్తున్నారని ఎద్దేవా చేశారు. స్థానిక బీజేపీ నాయకులు ఏసూరి సదానంద్, గుంటి సత్యనారాయణ, కిరీటా, మంచాలగోపి, నరేష్, పిట్ల శ్రీనివాస్, బొజ్జ నర్సింగ్రావు, పార్శి పరమేష్, సగత్ వాళ్ వంశీ, దయానంద్, రమేష్ పాల్గొన్నారు.



మెట్టుపల్లి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ భాష దినోత్సవం మరియు కాళోజి జయంతి సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలలు సమర్పించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు

# కాళోజీ జయంతి సభ




**జనగామ సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):**
జనగామ రైల్వే స్టేషన్ సమీపంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సభకు వేదిక కన్వీనర్ బి.శేషుకుమార్ అధ్యక్షత వహించగా పానుగంటి రామమూర్తి సమన్వయకర్తగా వ్యవహరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ధారాళంగా చదవడం రాయడం చదివిన దానిని అర్థం చేసుకొని స్వీయ రచన చేయడం సృజనాత్మక రచనలు చేసే సామర్థ్యాలను పెంపొందింప చేసే ఉద్దేశంతో పాఠశాల విద్యాశాఖ 'ఉన్నతి' కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. తెలుగు భాషోపాధ్యాయులకు మూడు రోజులపాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు. దీనికి అనుబంధంగా తెలుగు భాష అభ్యసన అభివృద్ధి వేదికల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఈ వేదికలు ప్రారంభమయ్యాయి. జనగామ జిల్లాలో కాళోజీ జయంతి న సంస్థను ప్రారంభించుకున్నారు. విద్యార్థుల నుండి మెరుగైన అభ్యసన ఫలితాలను రాబట్టుటతోపాటు భాషాపాధ్యాయులు పరస్పరం తమ వృత్తిపరమైన స్వీయ అనుభవాలను తమ తమ పాఠశాలలో సాధిస్తున్న విద్యార్థుల పురోగతిని, అందుకు చేపట్టిన ప్రయోగశీలమైన కృత్యాలను ఒకరికొకరు అందించుకునేందుకు ఈ సంస్థ దోహదపడుతుందని జిల్లా రిసోర్స్ పర్సన్ పానుగంటి రామమూర్తి వివరించారు. జనగామ జిల్లాలోని వివిధ మండలాల నుంచి హాజరైన తెలుగు భాషోపాధ్యాయులు తమ తమ ప్రసంగాల్లో వేదిక ఆదర్శాలను లక్ష్యాలను కొనియాడారు. పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా తలపెట్టిన 'లక్ష్య' కార్యక్రమం ప్రణాళికాబద్ధమైన వ్యూహాలను గురించి జిల్లా రిసోర్స్ పర్సన్స్ రజితకుమారి, త్రిపురారి పద్మ గారలు వివరించారు. ఈ "తెలుగుభాష అభ్యసనా అభివృద్ధి వేదికకు" మండలాల వారీగా ఎంపిక చేసిన ప్రతినిధులు హాజరై ప్రసంగించారు. మర్రిపల్లి రమేష్, సిరికొండ కుమారస్వామి, లక్ష్మణ్ బాబు. మంచినీళ్ల రాఘవులు సిద్ధులు, యాకోబురెడ్డి, నరసింహులు, సునీత, వసంత, శోభ మొదలైన వారు పాల్గొని కాళోజీ రచనలను జీవిత విశేషాలను కొనియాడుతూ తెలంగాణ భాష ఔన్నత్యానికి ప్రాభవానికి కాళోజి పడిన తపన ఆయన చేసిన కృషిని గురించి ప్రసంగించారు. అనంతరం వందన సమర్పణతో కార్యక్రమం ఘనంగా ముగిసింది.

## ఎమ్మెల్యేల జోక్యం లేకుండా డిడిలు కట్టిన ప్రతి ఒక్కరికీ గొర్రెల పంపిణీ చేయాలి

**చిల్వార్ సెప్టెంబరు 09 (ప్రజామంటలు):**
గొర్రెల పంపిణీలో ఎమ్మెల్యేల జోక్యం లేకుండా డిడి కట్టిన ప్రతి ఒక్కరికి గొర్రెల పంపిణీ చేయాలని,రెండో విడత గొర్రెల పంపిణీ మరింత వేగవంతం చేసి, లబ్ధిదారులందరికీ గొర్రెల పంపిణీ వెంటనే చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం(%+వీూ%) మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని హనుమాన్ గుడి కమీటి హల్ లో మండల విశ్రుత స్థాయి సమావేశం మండల కార్యదర్శి ఆవుల ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా కమీటి సభ్యులు బొల్ల రాజకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభిస్తారని ఆశతో అప్పు తెచ్చి గొర్రెల కోసం డీడీలు కట్టి 12 నెలలుగా ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు,ప్రభుత్వం గొల్లకురుమలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ప్రభుత్వానికి సూచించారు, గొర్రెల పెంపకందారులకు నగదు బదిలీ ఇవ్వాలని సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకుండా ఎమ్మెల్యేలు గొర్రెల పంపిణిలో భాగస్వామ్యం అవుతూ గ్రామాలలో భిఆర్ఎస్ పార్టీలో ఉన్న కార్యకర్తలను గ్రామానికి ఇద్దరిని ఎంపిక చేయడం వారి నుండి డబ్బులు వసూల్ చేయడం గొల్లకూరుమలను ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదు అని అన్నారు. వెంటనే ప్రజాప్రతినిధులు ఎంపిక చేయడం అనేది ఉపసవరించుకోవడం మానుకొని పార్టీలకు అతీతంగా గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి



గొర్రెలు,మేకల పెంపకందారుల సొసైటీ ఎన్నికలు నిర్వహించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని,దాని ద్వారా సొసైటీలు కనుమరుగే అయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు,తక్షణమే సొసైటీ ఎన్నికల నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, వర్షాకాలం ప్రారంభమై మూడు నెలలు దాటుతున్న ఇతర మందులు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని,తక్షణమే మూగజీవాలకు సరిపడా మందులు అందించాలని అన్నారు. గొల్ల కురుమలకు 10 లక్షలు ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని, 50 సంవత్సరాలు దాటినా వారికీ నెలకు 5000/ వేల పింఛన్ ఇవ్వాలని, ఈల్యాబ్ లో తప్పుగా నమోదు ఐనా పేర్లను సరిచేయాలనీ, తదితర సమస్యలు పరిష్కరించాలని ఈనెల 11 వ తేదిన సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పిల్పునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుర్ర అయిలయ్య, వడి కుమార్, దాసరగొండ రవి, దండిగ లింగయ్య, సూర్ణ అశోక్, దోకి మహేష్, గాడుదుల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా సరిహద్దు ఎస్పీల సమావేశం




**బోధన్ / జగిత్యాల సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):**
తెలంగాణ రాష్ట్రంలో రాబోవు అసెంబ్లీ ఎన్నికలు సజావుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు ముందస్తు చర్యలలో భాగంగా శనివారం నిజామాబాద్ జిల్లా బోధన్ లో అంతర్ రాష్ట్ర /జిల్లాల సరిహద్దు గల జిల్లాల ఎస్పీ ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో అంతర్ జిల్లా సరిహద్దు చెక్‌పోస్టుల ఏర్పాటుకు ప్రాంతాలను గుర్తించడం, ఉమ్మడి అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ ఓటింగ్ సంబంధిత పరికరాల రవాణా మరియు బందోబస్తు ఏర్పాట్ల గురించి, సరిహద్దు ప్రాంతాల్లో మాదక ద్రవ్యాలు, మద్యం, ఆయుధాలు మరియు ఇతర అక్రమ రవాణాను నియంత్రించడానికి తీసుకోవలసిన చర్యల గురించి, వి వి ఐపిలు/ విఐపి కదలికల సమయం లో పరస్పర సమాచార మార్పిడి మరియు బందోబస్తు ఏర్పాట్లలో సహకారం, సరిహద్దు ప్రాంతాలలో గత ఎన్నికల సమయాలలో జరిగిన నేరాలు మరియు శాంతిభద్రతల సమస్యల పై, ఏదైనా శాంతిభద్రతల సమస్యలు తలెత్తితే సరిహద్దు జిల్లాల మధ్య పోలీసు బలగాలను త్వరితగతిన చేరుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలపై, గత ఎన్నికల సమయం లో నేరాలకు పాల్పడిన వ్యక్తులను బైండొవర్ చేయడం లో సరిహద్దు జిల్లాల అధికారులు పరస్పర సహకారం ఉండాలన్నారు. ఎన్నికల ముందు, ఎన్నికల సమయం లో నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న అనుమానితులను గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ ఐపీఎస్, జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్, నిర్మల్ జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్, ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మరియు అంతర్ రాష్ట్ర/ జిల్లాల సరిహద్దు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్వి కళాశాల విద్యార్థులకు ఈవ్ టీజింగ్ నిర్మూలన పై అవగాహన

**జగిత్యాల సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):**
జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు షి టీం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ అధికారులు ఎన్ ఎస్ వి జూనియర్ కళాశాలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ నిర్మూలన గురించి, మానవ అక్రమ రవాణా నిర్మూలన, షి టీం సేవల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం ఇన్చార్జి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... విద్యార్థులు కళాశాలలో అందరు కలిసిమెలిసి ఉండాలని సీనియర్స్, జూనియర్స్ అనే తేడా లేకుండా ఒకరికొకరు చదువులో సహాయం చేసుకుంటూ ఒక లక్ష్యం, గోల్ ఏర్పాటు చేసుకుని దాని కనుగుణంగా కష్టపడి చదువుకోవాలని అన్నారు. ఎవరు కూడా బాల్య వివాహాలు చేసుకొని భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు అని, బాల్య వివాహాలు, మానవ అక్రమా రవాణా గురించి సమాచారం ఉంటె మాకు తెలియజేయాలని సూచించారు. సెల్ ఫోన్స్ అవసరం మేరకు ఉపయోగించాలని, ఎవరు కూడా సైబర్ నేరాలకు గురికావద్దు అని, తెలియని వ్యక్తులు నుండీ వచ్చే మెసేజ్ లకు రెస్పాండ్ కావద్దని, బ్యాంక్ అధికారులము అంటు ఎవరైన ఫోన్ చేసి అకౌంట్ వివరాలూ అడిగితే చెప్పవద్దు అని లాంటి విషయాలు ఇంట్లో పెద్దలకు తెలియజేయాలని అన్నారు.




కళాశాలలో సీనియర్ లు, జూనియర్ లు అంటూ విద్యార్థులను ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీం నెంబర్ కి 8712670783 సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ ఎస్.ఐ వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ వాలీబెగ్, మహిళా కానిస్టేబుల్ లు, కళాశాల అధ్యాపకులు,400 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు



**మహాదేవపూర్ సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా జడ్పీచైర్మన్ పుట్ట మధుకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు కడార్ల రాజేష్, కడార్ల శ్రీకాంత్, రాజకుమార్ లకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పుట్ట మధుకర్. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ శ్రీపతి బాపు, పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పెండ్యాల మమత, మండల యూత్ అధ్యక్షులు అలీమ్ ఖాన్, మెరుగు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్నప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్



**మహాదేవపూర్ సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన ఇరుగు రాళ్ల వరలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ మహాదేవపూర్ సామాజిక హాస్పటల్ లో చేరగా డాక్టర్ చంద్రశేఖర్ మెరుగైన వైద్యం కోసం జిల్లాలోని వంద పడకల హాస్పటల్ కు రిఫర్ చేయడంతో అంబులెన్స్ సంప్రదించగా డ్రైవర్ డిజిల్ కి 1000 రూపాయలు అవుతాయని అన్నారు. విషయం తెలుసుకున్న జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి అంబులెన్స్ కు వెయ్యి రూపాయలు ఇచ్చి బాధితులకు 2000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి వంద పడకల హాస్పిటల్ కు పంపించి మానవత్వం చాటుకున్నాడు.

## జగిత్యాల బిజెపి అసెంబ్లీ అభ్యర్థిగా డా. శైలేందర్ రెడ్డి దరఖాస్తు



**జగిత్యాల సెప్టెంబర్ 09 (ప్రజామంటలు)**
జగిత్యాల అసెంబ్లీ స్థానంలో బిజెపి అభ్యర్థిగా తాను పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని బిజెపి నాయకులు డా. ఎడమల శైలేందర్ రెడ్డి హైద్రాబాద్ లోని బిజెపి కార్యాలయంలో దరఖాస్తు చేశారు. శనివారం రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో ఎమ్మెల్యే టికెట్ ను ఆశిస్తూ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డా. శైలేందర్ రెడ్డి తన అప్లికేషన్ సమర్పించారు. ఈ సందర్భంగా డా.శైలేందర్ రెడ్డి మాట్లాడుతూ.... స్వతహాగా వైద్యుడిగా నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడనన్నారు. బీజేపీలో చేరిన నాటి నుంచి ప్రజల మధ్యలో ఉంటూ బిజెపి లక్ష్యాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలకు చేరువలో ఉన్నానన్నారు. బీజేపీ రాష్ట్ర పార్టీ తన దరఖాస్తును పరిశీలించి పోటీకి అవకాశం ఇస్తే విజయం సాధించేందుకు అందరి సహకారంతో కృషి చేస్తానని డా. శైలేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన వెంట సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్, పట్టణ కోశాధికారి కొక్కిన సత్యం గౌడ్, కోటగిరి వినయ్ కుమార్, బండపల్లి రాజశేఖర్, బద్దం వేణుగోపాల్ రెడ్డి లు ఉన్నారు.

## అరుణాచలేశ్వరుని మహిమలు అపారం రుద్రాక్ష గురూజి



**కోరుట్ల సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):**
కోరుట్ల పట్టణంలోని అతిపురాతనమైన మహాదేవ స్వామి ఆలయానికి అరుణాచల రుద్రాక్ష గురూజీ పర్యటనలో భాగంగా ఆలయానికి సందర్శించారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు భరద్వాజ్ శర్మ, శుక్ల వేద పండితులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అనంతరం శ్రీవారి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో భక్తులకు అనుగ్రహ భాషణం చేస్తూ అరుణాచలాన్ని జీవితంలో ఒక్క సారైనా దర్శించుకోవాలని ఇందులో గిరి ప్రదక్షిణ వల్ల సమస్త పాపలు తొలగి పోతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిరి మల్లె సత్యనారాయణ, రామిని శ్రీనివాస్, కముటాల రవీందర్, మంచాల జగన్ మరియు ఆలయ అధ్యక్షులు గెల్లె గంగాధర్ పాల్గొన్నారు.

# వసుధైక కుటుంబ లక్ష్యంతో జీ20 సదస్సు!

భారతదేశం ఆత్మ ఎప్పటికీ వసుదైక కుటుంబమనే సద్భావనతో నిండివున్నది. ప్రపంచమంతా ఒక్కటే..సర్వే జనా సుఖినోభవంతు.. అన్నది మన సంప్రదాయం. మన ఆశయం. దానికే కట్టుబడి భారత్ ముందుకు సాగింది. తరతరాలుగా సాగుతోంది. విశ్వజనీన సంక్షేమం మన లక్ష్యం. అది మన జీవనధార. మన పురాణాలు, ఇతిహాసాలు ఇదే చెప్పాయి. ఆచరించాయి. మన పురాణ పురుషులు, పూర్వులు, రుషులు అంతా ఇదే చెప్పారు. చెప్పిన ఆదర్శాలను ఆచరించారు. ఇంతటి ఉదాత్త లక్షణాలు ఉన్న ఈ దేశం ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా, దాడులు జరిగినా, మతం,సంస్కృతిపై విదేశీ దాడులు జరిగినా తన జీవనధారను విడిచి పెట్టలేదు. తన ఆత్మను వదులు కోలేదు. ఇంతటి ఉదాత్త పరపంపర కలిగివున్న మన భారతదేశం నిర్వహిస్తున్న జి20 సదస్సు కూడా ఇదే లక్ష్యంతో ముందుకు సాగాలని నిర్ణయించడం ఎంతో ముదావహం. ప్రపంచ మానవాళి సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సదస్సు నిర్వహించుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామం. వెనకబడిన దేశాలను ఆదుకోవడ మన్నది ఈ సదస్సు ప్రధాన లక్ష్యంగా ఉంది. అన్ని దేశాలు కలసి వెనకబడ్డ దేశాలను ముందుకు తీసుకుని వెళ్లడం బాధ్యతగా తీసుకోవాలన్న ఉదాత్త ఆశయం దాగి ఉంది. నిజానికి భారతదేశం అధ్యక్షతన జీ20 నిర్వహించుకోవడం ఎన్నో రకాలు విశిష్టమైనదిగా చెప్పుకోవాలి. అధ్యక్ష హోదాలో వర్ధమాన దేశాల కీలక సమస్యలు-ప్రాథమ్యాలపై భారత్ నిశితంగా దృష్టి సారించింది. అలాగే దక్షిణార్ధగోళ దేశాల గళాన్ని గట్టిగా వినిపించింది. వాతావరణ కార్యాచరణ-నిధుల సమీకరణ, ఇంధన పరివర్తన, 'ఎస్‌డిజి' లక్ష్యాల సాధన, సాంకేతిక పరిజ్ఞాన పరివర్తన వగైరాలపై ఆకాంక్షలు పెంచింది. సంబంధిత కార్యక్రమాలు, కార్యకలాపాలలో దేశవ్యాప్తంగా విస్తృత ప్రజా భాగస్వామ్యమే లక్ష్యంగా ముందుకు సాగింది. భారతదేశ జీ20 అధ్యక్ష పదవికి ఎనలేని విశిష్టతను ఆపాదించింది. భారత జీ20 అధ్యక్షత బాధ్యతను 'ప్రజల అధ్యక్ష పదవి'గా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఇది ఒక వివరణ మాత్రమే కాదు... ప్రేరణ కూడా! దేశవ్యాప్త మేధస్సుతోపాటు శక్తిసామర్థ్యాల సద్వినియోగం చిరస్మరణీయ జీ20 సృష్టికి ఎలా దోహదం చేయగలదో ఈ వ్యాఖ్య ప్రస్ఫుటం చేస్తుంది. 1997లో ఆసియాలో ఆర్థిక సంక్షోభం తలెత్తిన తర్వాత ప్రపంచంలో ఆర్థికంగా శక్తిమంతమైన దేశాలన్నీ కలిసి గ్రూపు ఏర్పాటు చేయాలని భావించాయి.

దీంతో 1999 బెర్లిన్‌లో తొలిసారి జీ20 సదస్సును నిర్వహించారు. వాస్తవానికి జీ20 ప్రధాన కార్యాలయం వంటిది ఏమీ లేదు. ఏ దేశంలో సదస్సు నిర్వహిస్తారో ఆ దేశమే ఏర్పాట్లు చూసుకొంటుంది. ఆ దేశమే అధ్యక్షత వహిస్తుంది. ఈ అధ్యక్ష ఎన్నిక కోసం జీ20ని ఐదు గ్రూపులుగా విభజించారు. గ్రూపులు వారీగా అధ్యక్ష బాధ్యతలు అందుతాయి. ఆ గ్రూప్‌లో ఓటింగ్ నిర్వహించి ఎంపిక చేస్తారు. వీటికి అదనంగా ఆహ్వానిత దేశాలు సంస్థలు ఉంటాయి. 2008 నుంచి స్పెయిన్ శాశ్వత ఆహ్వానిత దేశం. జీ20లో పాకిస్థాన్ లేదు. 2019లో నెదర్లాండ్స్, స్పెయిన్, థాయ్‌లాండ్, చిలీ, సింగపూర్, వియత్నాం, ఈజిప్ట్, సెనెగల్‌లను ఆహ్వానించారు. ఇక సంస్థల విషయానికి వస్తే వరల్డ్ బ్యాంక్, ఐరాస, అంతర్జాతీయ కార్మిక సంస్థ, ఓఈసీడీ, డబ్ల్యూహెచ్‌వో, ఐఎంఎఫ్, డబ్ల్యూటీవో, ఫైనాన్షియల్ స్టెబిలిటీ బోర్డు, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్‌లు దీనికి హాజరవుతాయి.జీ20 దేశాలు ముఖ్యంగా విస్తృత మైన ఆర్థిక అంశాలతో కూడిన అజెండాను చర్చిస్తాయి. వీటికి ప్రపంచ స్థాయి ప్రాధాన్యం ఉండాలి. సమకాలీన అంశాలను కూడా వీటిల్లో చేరుస్తారు. ముఖ్యంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, ఫైనాన్షియల్ మార్కెట్లు, పన్నుల విధానాలు, ఆర్థిక విధానాలు, అవినీతిపై పోరాటం వంటి అంశాలపై చర్చలు ఉంటాయి. వీటితో పాటు కొన్ని అనుబంధంగా ఉండే అంశాలపై కూడా చర్చ చేపడుతుంటారు. పర్యావరణ మార్పులు, ప్రపంచ ఆరోగ్యం, ఉగ్రవాద వ్యతిరేక పోరాటం వంటివి ఉంటాయి. జీ20 దేశాలు ముఖ్యంగా విస్తృతమైన ఆర్థిక అంశాలతో కూడిన అజెండాను చర్చిస్తాయి. వీటికి ప్రపంచ స్థాయి ప్రాధాన్యం ఉండాలి. సమకాలీన అంశాలను కూడా వీటిల్లో చేరుస్తారు.

ముఖ్యంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, ఫైనాన్షియల్ మార్కెట్లు, పన్నుల విధానాలు, ఆర్థిక విధానాలు, అవినీతిపై పోరాటం వంటి అంశాలపై చర్చలు ఉంటాయి. వీటితో పాటు కొన్ని అనుబంధంగా ఉండే అంశాలపై కూడా చర్చ చేపడుతుంటారు. పర్యావరణ మార్పులు, ప్రపంచ ఆరోగ్యం, ఉగ్రవాద వ్యతిరేక పోరాటం వంటివి ఉంటాయి. ఈ లక్ష్యాలకు అనుగుణంగా భారతదేశం ముందుగా దేశం లోని వివిధ ప్రాంతాల్లో జి20 లక్ష్యాలపై చర్చించింది.అన్ని రాష్ట్రాల్లో చర్చించి ముందుకు సాగారు. భారత దేశ జీ20 అధ్యక్ష బాధ్యతల్లో భాగంగా దేశంలోని 60 నగరాల్లో నిర్వహించిన సుమారు 220 సదస్సులు, సమావేశాలకు దాదాపు 30వేల మంది ప్రతినిధులు హాజరయ్యారు. అదేవిధంగా అనుబంధ కార్యక్రమాల్లో లక్షకుపైగా పాలుపంచుకున్నారు. మొత్తంమీద దేశం నలుమూలల నుంచి పౌరుల భాగస్వామ్యం తో జీ20 అనేక విధాలుగా ప్రజలతో మమేకమైంది. సంబంధిత మంత్రిత్వ శాఖలన్నీ ఈ కార్యక్రమాలు, కార్యకలా పాల్లో ఎంతో శ్రద్ధతో తమవంతు పాత్ర పోషించాయి. విద్యా మంత్రిత్వశాఖ ప్రజా భాగస్వామ్యంతో అనేక కార్యక్రమాలు నిర్వహించింది.

విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజం సహా విభిన్న భాగస్వాముల ఉత్సాహభరిత చొరవను చవిచూసింది. రాష్ట్ర, జిల్లా, సమితి, పంచాయతీ, పాఠశాల దాకా వివిధ స్థాయిలలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

వీటిద్వారా జీ20, జాతీయ విద్యా విధానం, ప్రాథమిక అభ్యాసం,గణిత పరిజ్ఞానంసహా భారత అధ్యక్ష పదవి కేంద్రంగాగల ప్రాధాన్యతలపై అవగాహన కల్పించారు.

మొత్తంగా ఈ కార్యకలాపాలు, కార్యక్రమాల్లో 23.3 కోట్ల మంది సమష్టిగా పాల్గొన్నారు. వీరిలో 15.7 కోట్ల మంది విద్యార్థులు, 25.5 లక్షల మంది ఉపాధ్యాయులు, 51.1 లక్షల మంది పౌర సమాజ సభ్యులు కూడా ఉన్నారు.ఇదంతా కూడా జి20 లక్ష్యాలు ప్రజలకు తెలపాలన్న సదాశయం దాగివుంది. భారత్ ఆచరిస్తున్న, చాటిచెప్పుతున్న సదాశయాలు ప్రపంచమానావాళికి మేలు చేయాలన్న లక్ష్యం నెరవేరితే అంతకుమించిన ప్రతిఫలం మరోటి ఉండదు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....

-ఎడిటర్

# రాముడే దేవుడు...



వరదలకు పాలెం అంతా వర్షపు నీరుతో నిండిపోయింది. అందరి ఇళ్ళల్లో మోకాలు లోతు నీళ్ళు వచ్చాయి. అయితే ఊరిలో ఉన్న శ్రీరాముల గుడిలోకి చుక్క నీరు రాలేదు. ఊరి జనం అందరూ తట్టా, బుట్టా సర్దుకుని గుడిలోకి వస్తున్నారు. "హమ్మయ్య గుడి ఉంది కాబట్టి బతికిపోయాం. అంతా రాములవారి దయ "అని ఓ ముదుసలి అన్నాడు.

వర్షం ఎక్కువైన కొద్ది నీళ్ళు ఊర్లోకి వస్తున్నాయి. అంత వర్షం వస్తున్నా కొద్దిగా కూడా గుడిలోకి నీళ్ళు రాకపోవడం జనాలను ఆశ్చర్యముకు గురి చేసింది. గుడిలోకి జనాలు పొట్టేత్తు త్తున్నారు. పిల్లా, పాపలతో జనాలు ఊరు ఖాళీ చేసి గుడిలోనే తల దాచుకుంటున్నారు.

రెండురోజుల నుంచి ఎడ తెరపి లేకుండా కురిసిన వర్షం ఆరోజు శాంతించింది. అందరూ రాములోరికి ముక్కుకొని తమ గృహలకు చేరుకుంటున్నారు.

ఓ పదేళ్ళ అమ్మాయి ఆ గుడి పూజారిని ఇలా అడిగింది " ఇంత వర్షం వచ్చినా గుడిలోకి నీళ్ళు ఎందుకు రాలేదు " అంది. దానికి పూజారి నవ్వుతూ "ఇది ఇప్పటి మాట కాదమ్మా, ప్రతి ఏడు ఇలానే వర్షాలు వస్తే ఈ గుడిలోనే తల దాచుకునే వాళ్లు ప్రజలు. నాన్న చెప్పేవారు "అన్నాడు.

"ఈ ఊరికి ఆ రాముని దయ వలన ఎ ముప్పు రాదన్నమాట " అంది ఆ అమ్మాయి.

పూజారి నవ్వుతూ "బాల వాక్కు బ్రహ్మ వాక్కు "అన్నాడు. మరుసటి రోజు నుంచి ప్రజలందరూ రాములోరికి టెంకాయలు సమర్పించారు. అందరిదీ ఒకే మాట "ఏ ప్రమాదం రాకుండా కాపాడావు స్వామి నీకు కోటి దండాలు "అని గుడి గంటలు గణ గణ మని మోగించారు. "ఇక ఎంత వర్షం వచ్చినా ఏ ప్రమాదం రాముని దయ వలన మనకు ఉండదు "అన్నాడు పూజారి. ప్రజలందరూ రామునికి దండాలు పెడుతూ "రాముడే దేవుడు "అనుకుంటూ వెళ్ళారు.

# పది మందికి ఉపయోగం....

వర్ధన పురంలో విరుపాక్షయ్య బాగా సంపాదించాడు. ఇద్దరు కొడుకులకు పెళ్లిళ్ళు చేశాడు. కోడళ్ళు కూడా అరమరికలు లేకుండాఉండే వారు. "మీరు ఎప్పుడు ఇలాగే ఉండాలి. వేరు కాపురం అనే మాట రాకూడదు. కలసి ఉండాలి "అన్నాడు."సరే అన్నారు కొడుకులు, కోడళ్ళు. వీళ్ళల్లో పెద్ద కొడుకు, చిన్న కోడలు దాన ధర్మాలు చేసే వారు కాదు. దీనికి విరుద్ధంగా చిన్న కొడుకు, పెద్ద కోడలు. " మనం ఉన్న దాంట్లోనే దానం చేయాలి, మనం బతకాలి, వాళ్ళని బతికించాలి అనే తత్వం. ఇదంతా విరుపా క్షయ్య కు తెలుసు.

ఎవరి వైఖరి ఎలా ఉంటుందోనని ఓ రోజు వారిని పిలిచి "మీకు అంటే మి కుటుంబానికి తలా ఒక లక్ష రూపాయలు ఇస్తాను. దీన్ని ఖర్చు పెట్టి వివరాలు నాకు చెప్పాలి "అన్నాడు.,"సరే "అన్నారు అందరూ. పెద్ద కొడుకు పెదవి విరిచి "ఏం దానం చేస్తాం "అని తన భార్యతో అన్నాడు. అదే మాట తన భర్త తో అంది చిన్న కోడలు. చిన్న కోడుకు, పెద్ద కోడలు మాత్రం "పదిమందికి ఉపయోగపడే పని చేయాలి "అని ఆలోచిస్తున్నారు.

డబ్బు దాచిన తన భర్తను డబ్బు అడిగింది పెద్ద కోడలు. మారు మాట్లాడక డబ్బు ఇచ్చాడు. ఎలాగు డబ్బు ఆయన దగ్గరే ఉంది కదాని చిన్న కోడలు ఆ డబ్బుతో ఏమి చేస్తావని అడగలేదు. పెద్ద కొడుకు తన భార్యతో " ఇప్పటికే మా తండ్రి చేసిన దానాలు చాలు, ఆ డబ్బు రేపు మన పిల్లలకు ఉపయోగపడుతుంది దాచుకుందాం "అన్నారు. దానికి పెద్ద కోడలు అనూహ్యంగా "సరే " అంది. చిన్న కొడుకు,"ఆ డబ్బుతో ఏం చేద్దామంటావ్ "అన్నాడు భార్యతో. "ఏదైనా ఉపయోగార్థం చేయండి "అంది.

ఆమె నోటి నుంచి ఆ మాట వచ్చినందుకు సంబరపడ్డాడు. భార్య అండ ఉంటే ఏమైనా చేయవచ్చు అనుకుని "మన ఊర్లో మంచి నీటికి చాలా దూరం వెళుతున్నారు. ఊరి మధ్యలో ఓ మంచి నీటి బాయి తవ్విస్తే "అన్నాడు. "మంచి ఆలోచన వెంటనే చేయండి " అంది. ఆ రోజే టెంకాయ కొట్టి పని ప్రారంభించాడు. నీటి బుడగ ఉబ్బింది. ఊర్లో వాళ్ళకి మంచినీటి కొరత తప్పింది.

ఇంకా మిగిలిన డబ్బు ఏం చేయాలి అనుకుంటుండగా , " మన ఊర్లో రాములు గుడి దగ్గర కూర్చోవడానికి ఏవీ లేవు. అక్కడ సిమెంట్ కుర్చీలు వేయిద్దాం "అంది. వెంటనే అక్కడ సిమెంట్ కుర్చీలు ప్రత్యక్షం. తన తమ్ముడు, తోటి కోడలు చేస్తున్న మంచి పనులు చూస్తూ "ఏదైనా మా న్నాన్న కే గా మంచి పేరు వచ్చేది అనుకున్నారు. దానాలు బాగా చేసే చిన్న కోడకు కూడా ఏవరో ఒకరు చేస్తే చాలు అనుకున్నాడు. పెద్ద కోడలు కూడా అతన్నే అనుసరించింది.

ఇక్కడ ఇద్దరి మానసత్వాలు మారిపోయాయి. చిన్న కొడుకు, కోడలు దాన ధర్మాలు చేస్తూ పేరు గడించారు. పెద్ద కొడుకు, కోడలు కు ఎటువంటి పేరు రాలేదు. ఇదంతా గమనించాడు విరుపాక్షయ్య. డబ్బును చూడగానే పెద్ద కోడలు మారింది. అయితే చిన్న కోడలు భర్తకు అండగా నిలబడింది. అదే విరుపాక్షయ్యకు నచ్చింది. భార్య, భర్త ఒకరికొకరు సహకరించుకుంటేనే ఏ పనైనా సజావుగా సాగుతుంది అనుకుని ఇద్దరి కొడుకులను, కోడళ్ళను పిలిచి ఇలా అన్నాడు. "మీ కు తలా లక్ష ఇచ్చాను, ఏమి చేశారు"? అని అడిగాడు


పెద్దకొడుకుని, పెద్ద కోడలు కల్పించుకుని దాన్ని దాచుకున్నాం మావయ్య "అంది. చిన్న కొడుకు వంక చూశాడు. "పది మందికి ఉయోగపడే పనులు చేశాను. అందుకు నా భార్య కూడా సహకరించింది,"అని వివరాలు అందించాడు.,"అదే నాకు కావాల్సింది మా రిన మీ వైఖరులు నాకు నచ్చాయి. మనం ఎప్పుడూ డబ్బు కోసం జీవించరాదు. పదిమందికి ఉన్నంత లో సహాయం చేయడం నేర్చుకోవాలి. మీరు నలుగురు ఎప్పుడు కలిసే ఉండాలి. మంచి కార్యాలకు డబ్బు ఖర్చు పెట్టండి "అని ఆశీర్వదించాడు.


-కనుమ ఎల్లారెడ్డి. 93915 23027

# ఆత్మ హత్యల నివారణ సామాజిక బాధ్యత

## సెప్టెంబర్ 10... ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం

హిందూ ధర్మ శాస్త్రాలు ఆత్మ హత్యను మహాపాతకంగా వర్ణిస్తాయి. ఓ కష్టం, ఓ నష్టం, ఆవేదన, ఆవేశం, ఆక్రోశం.. ఏదో ఒక కారణం. అనిశ్చితి, అభద్రత...ఏదోఒక ఆందోళన ఒత్తిడిని పెంచితే చటుక్కున ఒక్క క్షణంలో విలువైన ప్రాణాలను పణంగా పెట్టేస్తున్న అవివేకి మనిషే. వివేచన, విచక్షణ శక్తి ఉన్న ఏకైక జీవి మనిషి. అయినా బలవంతంగా నిండు ప్రాణాన్ని తనకు తానుగా బలిపెట్టు కుంటున్నదీ మానవుడే. ప్రేమ అనుబంధాల వైఫల్యం, ఆత్మీయులను కోల్పోవడం, కుటుంబ కలహాలు, అవాంఛిత గర్భం, వరకట్న వేధింపులు, నయంకాని జబ్బులు, అనారోగ్యం, తీర్చలేని అప్పులు, ఆస్తి నష్టం, పెరుగుతున్న ఆర్థిక సంక్షోభం, ఉన్నవారికి లేనివారికి మధ్య పెరుగుతున్న అంతరాలు, ఆర్థిక ఇబ్బందులు, రాజకీయ అస్థిరత, మతపరమైన విద్వేషాలు, సైద్ధాంతిక కారణాలు, హీరోలపై మితిమీరిన అభిమానం, ఉద్యోగాన్ని, గౌరవాన్ని, సామాజిక హోదాను కోల్పోవడం, నిరుద్యోగం, అనువంశిక, జన్యు లోపాలు, కుటుంబంలో ఎవరి అండదండలు లేకపోవడం ఆత్మహత్యకు ప్రేరేపిస్తున్నాయి. ఇలా చిన్న చిన్న కారణాలతోనే ఆత్మ హత్యలకు పాల్పడుతున్న ఘటనలు మనం నిత్యం చూస్తూనే ఉన్నాం. మహిళల కన్నా పురుషులే ఎక్కువగా ఆత్మహత్యలకు పాల్పడు తున్నారని, ముఖ్యంగా వివాహితుల్లో భార్యల కన్నా భర్తలే రెట్టింపు సంఖ్యలో బలవన్మరణాలకు సిద్ధ పడుతున్నారని తేలింది. వీరిలో నడివయసు వారే (30-44 ఏళ్లు) ఎక్కువ. పురుగు మందును తాగడం (37 శాతం), ఉరి వేసుకోవడం (26 శాతం), ఒంటికి నిప్పంటించు కోవడం (11 శాతం), నీళ్లలో మునిగిపోవడం (9 శాతం), తుపాకీతో కాల్చుకోవడం (1 శాతం), ఎత్తైన చోట్లనుండి దూకటం ద్వారా బలవన్మరణాలు అధికం అవుతున్నాయి. కాలంతో పాటు మారుతున్న జీవనశైలి ప్రభావాన్నీ కాదనలేం. పూర్వం ప్రేమ, ఆప్యాయత, అనురాగం అనే బంధాలు మనుషుల మధ్య ఎక్కువగా ఉండేవి. కానీ ప్రస్తుత ఒత్తిడి జీవితాల్లో అనేక మంది వాటికి దూర మవుతున్నారు. హిందూ శాస్త్రాల దృష్టిలో ఆత్మహత్య మహాపాతకం. ఊపిరాడకుండా చేసుకొని చనిపోయిన వాడు నరకంలో కూడా ఊపిరాడని శిక్షలోనే ఉంటాడు. కత్తితో పొడుచుకొని చనిపోయిన వాడు నరకాగ్నిలో సదా తనను తాను పొడుచుకుంటూనే ఉంటాడు. (బుఖారీ 2:446). ఒకడు ఏ వస్తువుతో ఆత్మహత్య చేసుకుంటాడో పునరుత్థాన దినాన అదే వస్తువుతో హింసించ బడతాడు. (బుఖారీ 8:73). క్రైస్తవం దృష్టిలో ఆత్మహత్య తప్పు. పౌలు ఈ లోకంనుంచి వెళ్ళిపోవలను కుంటాడు (ఫిలిప్పీ1:20 ఎక్కువ మంది క్షణికావేశంలోనే ఆత్మహత్యలు చేసుకుంటారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) గణాంకాల ప్రకారం, ఏటా 8 లక్షల మంది ఆత్మ హత్యలు చేసు కుంటున్నారు. 15 నుంచి 29 ఏళ్ల మధ్య వయస్సు వారి మరణాలకు రోడ్డు ప్రమాదాల తర్వాత రెండో ప్రధాన కారణం ఆత్మహత్యలే. భారత దేశంలో గంటకు 14 ఆత్మహత్యలు జరుగుతున్నట్లు నేషనల్ క్రైమ్స్ రికార్డ్స్ బ్యూరో వెల్లడించింది. అన్ని వయసుల వారూ ఆత్మ హత్యలు చేసుకుంటున్నా, ప్రపంచ వ్యాప్తంగా పురుషుల్లో ఆత్మ హత్యల రేటు ఎక్కువగా ఉంది. ఆత్మహత్యలకు, మానసిక రుగ్మతలకు మధ్య సంబంధం ఎక్కువగా ఉంది. గ్రామీణ ప్రజల్లో ఆత్మహత్యల రేటు ఎక్కువగా ఉంటోంది. ఘర్షణలు, విపత్తులు, హింస, ఒంటరి తనం లాంటివి ఆత్మ హత్యలకు ప్రేరేపిస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. సార్క్ దేశాలైన భారత్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, భూటాన్, మాల్దీవుల్లో ప్రతీ లక్ష మందిలో 8 నుండి 50 మంది దాకా ఆత్మ హత్యలకు పాల్పడు తున్నారని తేలింది. ప్రపంచ వ్యాప్తంగా భారతదేశం 45వ స్థానంలో ఉండగా, శ్రీలంక 12వ స్థానంలో ఉంది. 2003లో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవ మొదటి కార్యక్రమంలో, ప్రపంచ ఆరోగ్య సంస్థ 1999లో ప్రపంచ ఆత్మ హత్యల నివారణకు చూపిన చొరవ దాని అమలు కొరకు చేసిన ప్రణాళికలకు సంబంధించి ప్రస్తావించ బడింది. 2011లో ఒక అంచనా ప్రకారం ఈ సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ 40 దేశాలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాయి. సెప్టెంబర్ 10న ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని దాదాపు 40 దేశాలు అధికారికంగా చేపడు తున్నాయి. ఆత్మ హత్యల నివారణ కోసం అంతర్జాతీయ అసోసియేషన్, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ మానసిక ఆరోగ్య సమాఖ్యలతో కలిసి ప్రపంచ ఆత్మ హత్యల నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఆత్మహత్య అనేకంటే ఇచ్ఛా మరణం అనటమే సరైనది. అది బలవన్మరణం కాదు. ఇచ్ఛా మరణం పొందిన వారిలో... భీష్మాచార్యుడు అంపశయ్యపై తనువు చాలించాడు. స్వామి వివేకానంద కపాల మోక్షం పొందారు. పోతులూరి వీర బ్రహ్మం సజీవ సమాధి అయ్యారు. కానూ సన్యాల్ ఉరి వేసుకుని చనిపోయారు. ఐ.పి.సి.309 సెక్షన్ ప్రకారం ఆత్మహత్యా ప్రయత్నం చేసి, బ్రతికిన వారిపై కేసులు పెడతారు. ఇప్పుడు ఆ సెక్షన్ రద్దుకోసం భారత లా కమిషన్ సిఫారసు చేసింది. ఆత్మహత్యా యత్నం నేరం కాదు అని సుప్రీంకోర్టు వ్యాఖ్యలు చేసింది. తీవ్రమైన నిరాశ నిస్పృహలతోనే ఆత్మ హత్య చేసుకోవాలని ఎవరైనా భావిస్తారు. వారికి కావలసింది సహాయం కానీ శిక్ష కాదు అని స్పష్టం చేసింది. ఆత్మ హత్యకు ప్రయత్నించటాన్ని నేరంగా పరిగణిస్తున్న ఐపీసీ 309 సెక్షన్‌ను తొలగించాలని పార్లమెంటుకు సిఫార్సు చేయడం కూడా జరిగింది.




రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494

# అదో భూతల స్వర్గం..

ఓ పక్క సరస్సు... అందులో తెల్లని, గులాభి తామరపూలు.., తామరాకుల మీద వాలే రంగు రంగుల పక్షులు.., వీటన్నిని మధ్య.. అలా ఆ పడవలో వెళ్తుంటే..లాహిరి లాహిరి లాహిరిలో.. అంటూ పాట పాడుకోవాల్సిందే. ఇటువంటి అందమైన ప్రదేశం ఎక్కడుందో తెలుసా..? ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లా లో ఉన్న కొండకర్ల పక్షుల అభయారణ్యం మిమ్మల్ని ప్రకృతి ఒడిలోకి తీసుకువెళుతుంది, వివిధ రకాల వృక్షసంపద, పక్షులు, కొండలు మరియు స్వచ్ఛమైన గాలి మిమ్మల్ని మంత్రముగ్ధులను చేస్తుంది. కొల్లేరు సరస్సు తర్వాత రెండవ పెద్ద మంచి నీటి సరస్సు ఈ కొండకర్ల. కొండలు, కొబ్బరి చెట్లు ఆవకు ప్రత్యేక అందాన్ని చేకూర్చుతున్నాయి. కొండకర్ల అవ పక్షుల అభయారణ్యం ఒక ప్రసిద్ధ పర్యాటక కేంద్రం . విశాఖపట్నం జిల్లా, అచ్యుతాపురం మండలం కొండకర్ల వద్ద ఉన్నపెద్ద మంచి నీటి సరస్సునే "కొండకర్ల ఆవ"గా పిలుస్తారు. మునగపాక నుండి అచ్యుతాపురం మండలాల వరకు సుమారు 1,832 ఎకరాల విస్తీర్ణంలో ఉంది.. కొండకర్ల ఆవా సరస్సు భారతదేశానికి స్వాతంత్ర్యానికి ముందు విజయనగరం రాజులు మరియు బ్రిటీష్ వారికి ప్రసిద్ధ పిక్నిక్ స్పాట్. వారు విశ్రాంతి తీసుకోవడానికి అభయారణ్యం వరకు ప్రయాణించేవారు. ఈ సరస్సు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో శారదా నది వెంబడి ఉన్న మొత్తం ఇరవై ఒక్క గ్రామాల అవసరాలను తీరుస్తుందని నమ్ముతారు.



ప్రజా మంటలు రచయితలకు మనవి

సామాజిక, రాజకీయ అంశాలపై విశ్లేషణాత్మక రచనలు ఆహ్వానిస్తున్నాం. జయంతి, వర్ధంతి ల రచనలకు పంపకండి. సామాజిక దృక్పథంతో, శాస్త్రీయ, తార్కిక దృష్టితో రాసిన రచనలకు ప్రాధాన్యత. మీ రచనలను వర్డ్ యూనీకోడ్, పేజ్ మేకర్ అను 7.0 ఫైల్‌లలో 350 నుండి 400 లపదాలకు మించకుండా ఈమైల్ : prajamantalu@gmail.com కు పంపండి.

ఎడిటర్.

## పాల్కురికి సోమనాథుని భారీ విగ్రహ ఆవిష్కరణ

# సోమనాథుని స్మృతివనం ప్రారంభం



పాల్కురికి సోమనాథుని భారీ విగ్రహ ఆవిష్కరణ ఒక చారిత్రక ఘటన. తొలి తెలుగు స్వతంత్ర కవి, వీరశైవ విప్లవ కవి పాల్కురికి సోమనాథుడు. ఆయన వ్రాసిన బసవపురాణం తెలుగులో మొదటి స్వతంత్ర కావ్యం. సంఘసంస్కర్త, విశ్వగురువు బసవన్న మరియు ఇతర శివశరణుల వాస్తవ గాథ అది. సోమనాథుని మరొక గొప్ప రచన పండితారాధ్య చరిత్ర. అది మల్లికార్జున పండితారాధ్యుని జీవిత చరిత్రయే కాదు, ఆనాటి సమాజాన్ని చిత్రించిన విజ్ఞాన సర్వస్వం. సోమనాథుడు తెలుగు వారి విజ్ఞాన ఖని. సోమనాథుని జన్మ స్థలం తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లాలోని పాలకుర్తి గ్రామం.

ఆ మహాకవి విగ్రహాన్ని పాలకుర్తిలో ప్రతిష్టించాలని 1992 లో ఏర్పడిన సోమనాథ కళా పీఠం సాహిత్య సాంస్కృతిక వేదిక ప్రయత్నాలు ప్రారంభించింది. బసవ కల్యాణ పట్టణంలోని బసవన్న గుడిలోనున్న పాల్కురికి సోమనాథుని కుడ్య చిత్రాన్ని సేకరించింది. ఈ ప్రయత్నాలను తెలుసుకొన్న తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పేర్వారం జగన్నాథం సంతోష పడ్డరు. విగ్రహాన్ని విశ్వవిద్యాలయం పక్షాన ప్రదానం చేయటానికి ఆసక్తి కనబరచింద్రు. సోమనాథ కళా పీఠం నుంచి 1994లో దరఖాస్తు తీసికొని ఆళ్లగడ్డలో చెక్కించి నాలుగు అడుగుల ఎత్తున్న విగ్రహాన్ని పాలకుర్తికి పంపించింద్రు.

ఈ విషయంలో రాపోలు ఆనంద భాస్కర్, డాక్టర్ రాపోలు సత్యనారాయణ, మార్గం లక్ష్మీనారాయణ ఎప్పటికప్పుడు తెలుగు విశ్వవిద్యాలయంతో సమన్వయం చేసింద్రు. శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు గంగు కృష్ణమూర్తి, కార్యనిర్వహణ అధికారి పందిళ్ల శేఖర్ బాబు చక్కని కోష్టాన్ని నిర్మింపచేసి విగ్రహాన్ని సందర్శకులకు అందుబాటులో ఉంచింద్రు. 2003 మార్చ్ 3 నాడు శాసనసభ్యుడు డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్ రావు అధ్యక్షతన, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పేర్వారం రాములు విగ్రహాన్ని లాంఛనంగా ఆవిష్కరించింద్రు. సోమనాథ కళా పీఠం పురస్కార ప్రదానోత్సవాలు, ఇతర కార్యక్రమాలలో సోమనాథునికి మొదటి మొక్కు చెల్లింపుతో పాటు, ప్రతి ఫాల్గుణ పౌర్ణమికి దీపారాధన జరిపిస్తున్నది.



2017 డిసెంబర్ లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల వేదిక వద్దకు ఇక్కడి నుంచి సాహితీ జ్యోతిని చేర్చింది. పాలకుర్తిలో బసవేశ్వర విగ్రహం కూడా ఉండవలసిన అవసరాన్ని గుర్తించి శివశరణ కొండ బసవరాజు సొంత పైకం వెచ్చించి శిలా విగ్రహాన్ని చేయించింద్రు. సోమనాథుని విగ్రహం పక్క ఈ విగ్రహానికి శాసనసభ్యుడు ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీద 2018 ఏప్రిల్ 18 బసవ జయంతి సందర్భంగ ఆవిష్కరణ జరిగింది.

తెలంగాణ ఉద్యమ సమయంలో సోమ నాథుని జన్మస్థలం విషయంలో కొందరు ఆంధ్ర పండితులు రచ్చ చేసిం ద్రు. సామ జగన్ రెడ్డి, డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ సుంకిరెడ్డి నారాయణ రెడ్డి వంటి పరిశోధకులు ఆ గాలి వాదనల ను గట్టి గా తిప్పి కొట్టింద్రు. ద్వానా శాస్త్రి వంటి ఆంధ్ర రచయితలు కూడా సోమనాథుడు తెలంగాణ కవి, పాలకుర్తి వాడు అని కట్టుబడి ఉన్నరు. రచయితలు, ఉద్యమకారులు పాలకుర్తి మట్టి ముట్టుకొని ప్రేరణ పొందింద్రు. ఉద్యమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పాల్కురికి సోమనాథుని తెలంగాణ ఆదికవిగా ప్రకటించింద్రు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత 2017లో ముఖ్యమంత్రి హోదాలో స్వయంగా పాలకుర్తికి వచ్చి సోమనాథుని స్మృతి వనం ఏర్పాటుకు, సోమనాథుని భారీ విగ్రహ ప్రతిష్ఠాపనకు నిధులు విడుదల చేసింద్రు.

పాలకుర్తి, బమ్మెర, వల్మిడి (వాల్మీకిపురం) లను కలుపుకొని పర్యాటక వలయం కోసం 137 కోట్ల రూపాయల భారి నిధులు ఇచ్చింద్రు. ఉమ్మడి వరంగల్ కలెక్టర్ వాకాటి కరుణ, జనగామ కలెక్టర్ అల్లమ రాజు శ్రీదేవసేన లు చక్కటి ప్రణాళికలు రచించి అమలు చేసింద్రు. తరువాతి కలెక్టర్లు నిఖిల, శివలింగయ్య లు కూడా అంకితభావంతో పనిచేసింద్రు. పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యులు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి పర్యాటక వలయాన్ని తన జీవిత ఆశయంగా మలచుకొన్నరు. సోమనాథుని స్మృతి వనం కోసం స్వయంభువ శ్రీ సోమేశ్వరస్వామి వెలసిన క్షీరగిరి దాపున ఉన్న కోనమ్మ బోడును ఎంచుకొన్నరు. అర్చక స్వామి దేవగిరి వెంకట రాజేశ్వర శర్మ మార్గదర్శనంలో గుత్తేదారు, దేవస్థాన ధర్మకర్త కోడూరు నరసింహారెడ్డి అత్యంత శ్రద్ధగా పని చేయించింద్రు. ఆల్లగడ్డ శిల్పి బాల సుబ్రహ్మణ్యంచే 12 అడుగుల ఎత్తు, 10.5 టన్ ల బరువు ఉన్న భారీ శిలా విగ్రహాన్ని చెక్కించింద్రు. కింద 83 అడుగులు, పైన 9 అడుగుల వెడల్పు, 46 అడుగుల ఎత్తు, 4 ఏటవాలు స్తంభాలతో నిర్మించిన స్తూపాకార వేదిక పై 2022 సెప్టెంబర్ 6 వ తేదీ నాడు విగ్రహాన్ని పొందించింద్రు.

సమావేశ మందిరం, కార్యాలయం, ఆహార శాల భవనాలు నిర్మించింద్రు. ప్రాంగణం అంతా సుందరీకరణ చేయించింద్రు. సర్వాంగ సుందరంగా సిద్ధమైన పాల్కురికి సోమనాథుని స్మృతి వనం ను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చొరవతో, మం త్రులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, సత్యవతి రాథోడ్, ఎం పి మాలోత్ కవిత సమక్షంలో ఆర్థిక ఆరోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్ రావు 2023 సెప్టెంబర్ 4 సోమవారం నాడు ఆవిష్కరణ చేసింద్రు. గ్రామ సర్పంచ్ వీరమనేని



యాకాంత రావు, సోమనాథ కళా పీఠం పక్షాన డాక్టర్ రాపోలు సత్యనారాయణ, మార్గం సాయి సందీప్ తేజ, సాహిత్య అభిమానులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో ఉపస్థితులైనరు. ఆలయ ఆధునీకరణలో భాగంగా దేవుని గుట్ట మెట్టు దారి పక్కన ఉన్న సోమనాథుడు, బసవేశ్వరుడు విగ్రహాలను స్మృతి వనం లోనికి చేర్చినరు.

సోమనాథుని ఈ చిన్న విగ్రహాన్ని చతుష్పాద వేదిక నీడన పెద్ద విగ్రహం కింద ప్రతిష్ఠ చేయవలసి ఉన్నది. బసవేశ్వర విగ్రహాన్ని కూడా సముచితమైన చోట ఏర్పాటు చేయవలసి ఉంది. పండితారాధ్య విగ్రహాన్ని చేయించ వలసి ఉంది.

పాలకుర్తి చెరువులో మడివేలు మాచయ్య గుడి కట్టించ వలసి ఉంది. ఇంకా శివ శరణుల విగ్రహాలు చేయించి రహదారి మధ్య, అనువైన మరికొన్ని చోట్ల నిలుపవలసి ఉంది. త్వరలో మిగతా పనులు పూర్తి కాగలవని సోమనాథుని అభిమానులు ఆశాభావంతో ఉన్నరు. ఇప్పటికే పాలకుర్తికి పర్యాటకుల రాక పెరిగింది.

డాక్టర్ రాపోలు సత్యనారాయణ
అధ్యక్షుడు, సోమనాథ కళా పీఠం
పాలకుర్తి, 9440163211

## దళితబంధుపై అధికారుల కసరత్తు



నిర్మల్,:ఈ సారి నియోజకవర్గానికి 1100 యూనిట్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే నెల 1వ తేదీనుంచి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నారు.తొలి విడతలో నియోజకవర్గానికి 100మందిని ఎంపిక చేయాలన్న నిబంధన ఉండటంతో.నిర్మల్, ముథోల్‌లలో 100 మంది చొప్పున, ఖానాపూర్‌లోని నాలుగు మండలాల్లో 61 మందిని ఎంపి కచేసి యూనిట్లు స్థాపించారు. తొలి విడతలో ఎంపికచేసిన కొన్ని గ్రామాల్లో అనర్హులు (అధికార పార్టీ నాయకులు, ఉద్యోగుల కుటుంబాలు, రాజకీయ పలుకుబడి ఉన్నవారికి) పథకం వర్తింపజేశారనే ఆరోపణలు వచ్చాయి. నర్సాపూర్(జి) గ్రామంలో అనర్హులకు ఇచ్చారని ఆ గ్రామానికి చెందిన దళిత సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేసిన విషయం విదితమే. మలి విడతలోనూ ఎంపిక ప్రక్రియ ఎమ్మెల్యేల చేతుల్లో ఉండటంతో ఈసారి ఎవరిని ఎంపిక చేస్తారనే ఉత్కంఠ నెలకొంది. ప్రభుత్వం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తుండటంతో.. చాలా మంది దీనిపై ఆశలు పెట్టుకున్నారు. తొలి విడత కొన్ని గ్రామాలకే పరిమితం కావడం.. రెండో విడతలో సంఖ్యను పెంచడంతో ఎక్కువ మంది ఈ సాయం కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు. మొదటి విడతలో దళితుల సంఖ్య తక్కువగా ఉన్న గ్రామాలను ఎంపిక చేశారు. ఒకటి, రెండు గ్రామాలు మినహా ఎంపిక చేసిన అన్నింట్లో ఉన్న లబ్ధిదారులందరికీ ఈ పథకం వర్తింప చేయడంతో రాని వారంటూ ఎవరూ లేకపోవడంతో వ్యతిరేకత అంతగా కనిపించలేదు. రెండో విడతలో దళిత కుటుంబాల సంఖ్య ఎక్కువగా ఉన్న గ్రామాలు ఉండటంతో ఎంపిక ప్రక్రియ ఉత్కంఠ కలిగిస్తోంది. గ్రామం యూనిట్‌గా తీసుకుం టారా.. లేదంటే ఆయా గ్రామాల నుంచి కొన్ని కుటుంబాల చొప్పు న పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేస్తారా అనేది స్పష్టత రావడం లేదు. అధికారికంగా ఉత్తర్వులు ఇంకా రానప్పటికీ యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. ఈ సారి జిల్లాలో నిర్మల్, ముథోల్ నియోజకవర్గంలో 1100 మంది చొప్పున, ఖానాపూర్ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 671 మందిని ఎంపిక చేయనున్నారు. లబ్ధిదారులు 104 అంశాల్లో ఉపాధి నిమిత్తం యూనిట్లు ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. తొలి విడతలో ఎక్కువ మంది వాహనాలు కొనుగోలు చేసేందుకు ప్రాధాన్యమిచ్చారు. అత్యధికులు కార్లు, ట్రాక్టర్లు, ట్రాలీలు, వరికోత యంత్రాలు, సరకులు రవాణాకు వినియోగించే వాహనాలు కొనుగోలు చేశారు. ఇప్పటికే గ్రామాల్లో అవసరానికి మించి వాహనాలున్నాయి. దీంతో కొత్తగా కొనుగోలు చేసినవారికి ఉపాధి లభించని పరిస్థితి. పథకం కింద తొలి విడత ప్రక్రియ సమర్థంగా పూర్తి చేశాం. తొలి విడతలో 261 యూనిట్లు స్థాపించి రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉన్నాం. రెండో విడతపై ఉన్నతాధికారుల నుంచి మౌఖికంగా ఆదేశాలు వచ్చాయి. గ్రామాలు, లబ్ధిదారుల ఎంపిక పూర్తయిన తర్వాత స్థాపనపై కసరత్తు చేస్తాం

## తగ్గిన కొనుగోలు.. కానరాని కాసులు

గజ్వేల్: రెండేళ్లుగా ఆదాయం అంతంత మాత్రమే వచ్చింది. పంటల దిగుబడి పడిపోవడం, కొందరు ఇతర ప్రాంతాల్లోకి వెళ్లి పంటల విక్రయించుకోవటం కారణంగా ఆదాయం రావటం లేదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ఏడాది కూడా లక్ష్యం నెరవేరలేదు. పంటలను కొనుగోలు చేసే కేంద్రాలు, వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు కొనుగోళ్ల మొత్తంలో చెల్లించే 1 శాతం ఫీజును మార్కెట్లు తమ ఆదాయంగా పరిగణించుకుని ఆ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, అనుబంధ రంగాల పరిధిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటారు. గ్రామాల్లో అనుసంధాన రోడ్లు, పశువైద్య శిబిరాలు, మార్కెట్‌యార్డుల్లో వసతుల కల్పన, షెడ్లు, రైతులకు సౌకర్యాలు కల్పిస్తుంటారు. జిల్లాలో మొత్తం 14 మార్కెట్ కమిటీలున్నాయి. 1.50 లక్షల మంది ఏటా రెండు సీజన్లు కలిపి 8.10 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



చేసి ఉత్పత్తులను కొనుగోలు చేస్తోంది. ప్రైవేటు వ్యాపారులు ఉత్పత్తులు కొనుగోలు చేసి ప్రభుత్వానికి సెస్సు చెల్లిస్తుంటారు. గత వానాకాలం సీజన్‌లో ప్రకృతి సహకరించక పంటల దెబ్బతిన్నాయి.

## కాలుష్యం తగ్గి.. హరితం సిద్ధించేలా!

జిన్నారం: హైదరాబాద్ మహా నగరానికి చేరువులో జిన్నారం మండలం ఖాజీపల్లిలో 1650 ఎకరాల విస్తీర్ణంలో అడవులు ఉన్నాయి. వాటిని అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే ప్రముఖ సినీ నటుడు ప్రభాస్ దత్తత తీసుకొని రూ.2 కోట్ల విరాళం ఇచ్చారు. అటవీ అభివృద్ధి పనుల్లో భాగం గా సీత్రూ వాల్ నిర్మాణంతో పాటు మరికొన్ని పనులు చేపట్టారు. ఈ అడవి పరిధి కిష్టాయపల్లి శివారులోని 25 ఎకరాల్లో అరుదైన మొక్కలు నాటారు. ప్రస్తుతం మరో 25 ఎకరాల్లో ఎస్ఎంఎం ప్లాంటేషన్ కోసం పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.



## రాచబాటలో సమస్యల మేట



కేతేపల్లి :విస్తరించిన 65వ నెంబరు జాతీయ రహదారిపై ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల చేయాల్సిన పనులు నేటికీ అసంపూర్తిగా వదిలేశారు. దీంతో వాహనాదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామ శివారులోని నకిరేకల్ బైపాస్ జంక్షన్ వద్ద అండర్ నిర్మించాలని ప్రతిపాదించినా ఆచరణలోకి రాలేదు. మల్లన్నగుట్ల వద్ద ప్రమాదకర కూడలిలో అండర్‌పాస్ నిర్మించాలని స్థానికులు పదేళ్లుగా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. కొర్లపహాడ్, కేతేపల్లి, చీకటిగూడెం, ఉప్పలపహాడ్ గ్రామాల బస్‌స్టేజీల వద్ద జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ ప్రతిపాదించిన పనులు ప్రారంభానికి నోచుకోలేదు. రాచబాటలో ప్రతిపాదించిన గ్రామాలలో సర్వీసు రోడ్ల వెంట డ్రైనేజీలను అవసరమైన చోట నిర్మించలేదు. గ్రామాలలో అర్ధాంతరంగా ఆగిపోయాయి. దీంతో వానలు వచ్చిన ప్రతిసారీ ఇళ్లముందు వర్షపు నీరు నిలుస్తోంది. ఉమ్మడి జిల్లాలో చౌటుప్పల్, చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూర్, నకిరేకల్, కేతేపల్లి, సూర్యాపేట, చివ్వెంల, మునగాల, నడిగూడెం, కోదాడ మండలాల్లోని 31 గ్రామాల్లో సర్వీసు దారులు ఉన్నాయి. వాటివెంట డ్రైనేజీలు, వీధిదీపాలు ఏర్పాటు చేయక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై ప్రమాదాలు జరిగిన సందర్భంలో ఆందోళనలు చేస్తే సంబంధిత అధికారులు, గుత్తేదారులు హామీలు ఇస్తున్నారే తప్ప పనులు మాత్రం చేయడం లేదు. ఉమ్మడి జిల్లాలోని సుమారు పద్దెనిమిది గ్రామాల్లో సర్వీసు రహదారులు అసంపూర్తిగా ఉన్నాయి. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. సర్వీసుదారుల ఉన్న బస్‌షెల్టర్‌లు పల్లెలకు దూరంగా ఉండటంతో అవికూడా నిరుపయోగంగా ఉన్నాయి. జాతీయ రహదారి విస్తరణ సమయంలో ప్రభుత్వం, అధికారులు అనేక హామీలు ఇచ్చారు. రహదారి విస్తరణలో స్థానికంగా చేయాల్సి పనులు సూచించాలని గుత్తేదారు సంస్థ, జాతీయరహదారుల అభివృద్ధి సంస్థ వారు కోరారు. వారి సూచనల మేరకు అవసరమైన ప్రతిపాదనలు ఇంజినీరింగ్ నిపుణుల సహకారంతో అందజేశాం. అయినా పట్టించుకునే వారు లేరు. దీంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు.

## జాతీయ రహదారి వెంట నామమాత్రంగా పనులు

సంగారెడ్డి: జాతీయ రహదారి 65 పక్కన ప్రవహిస్తున్న మురుగు కాలువలను తలపిస్తోంది. దీనివల్ల రోడ్డు కుచించుకుపోవడంతో పాటు ప్రమాదాలు పెరుగుతున్నాయి. ప్రధానంగా ద్విచక్రవాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారు. సంగారెడ్డి పర్యటనకు వచ్చిన మంత్రి హరీశ్‌రావుఈ విషయాన్ని గమనించారు. తక్షణం సమస్య పరిష్కరించాల్సిం దిగా పంచాయతీ, పురపాలిక అధికారులను ఆదేశించారు. మరోసారి వచ్చేసరికి పూర్తిస్థాయిలో పనులు చేయాలని స్పష్టం చేశారు. అధికారులు కొన్ని చోట్ల మొక్కుబడిగా పనులు చేసి మధ్యలోనే వదిలేశారు. ఇప్పుడు పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. మురుగు ప్రవహించేం దుకు పైపులు వేయాల్సిన అధికారులు చాలా చోట్ల తవ్వి అలాగే ఉంచారు. రోడ్డుపై పోసిన మట్టికుప్పల వల్ల ప్రమాదాలు జరిగే ఆస్కారమే ర్పడింది. కంది చౌరస్తా దాటిన తర్వాత నుంచి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వరకు వాహనదారులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణించాల్సి వస్తోంది. ఈ మధ్యదూరంలో రెండు



చోట్ల మలుపులు తీసుకునే అవకాశం ఉంది. వాహనాల వేగం తగ్గించేందుకు వీలుగా సూచికలు, ఏర్పాట్లు ఉండాలి.

## పల్లెల్ని ముంచెత్తుతున్న గుట్కా

మార్కాపురం : జిల్లాలోని మారుమూల పల్లెల్నీ గుట్కా ముంచెత్తుతోంది. న్యాయస్థానం ఉత్తర్వులున్నాయంటూ పోలీసులు, స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు గత కొంతకాలంగా ఉదాసీనంగా ఉండడంతో ఈ దందా యథేచ్ఛగా సాగుతోంది. బడ్డీ మొదలు సరకుల దుకాణం వరకు అన్నిచోట్లా అమ్మకాలు సాగుతున్నాయి. ప్రతి నెలా రూ. 10 కోట్ల వరకూ వ్యాపారం జరుగుతున్నా అధికార యంత్రాంగం గుట్కా కట్టడికి తీసుకుంటున్న చర్యలు శూన్యం. జిల్లాలో నిషేధిత పొగాకు ఉత్పత్తులు చాప కింద నీరులా విస్తరిస్తున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి రూ.కోట్ల విలువ చేసే గుట్కా, పాన్ మసాలను దిగుమతి చేసుకుని విక్రయిస్తున్నారు. ఇటు పోలీసులు, అటు ఆహార తనిఖీ అధికారులు పట్టించు కోకపో వడంతో అక్రమార్కులు ఆడింది ఆట .. పాడింది పాటగా మారింది. జిల్లాకు అధిక శాతం బెంగళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుంచి గుట్కా వస్తోంది. ఇతర సరకుల మాటున వీటిని తీసుకొస్తున్నట్లు తనిఖీల్లో స్పష్టమవుతోంది. అయితే ఆహార భద్రత అధికారులు కూడా పట్టించుకో కపోవడంతో పశ్చిమ



ప్రాంతంలో అక్రమార్కులు పెద్దఎత్తున విక్రయాలు చేపడుతూ రూ. కోట్లు సంపాదిస్తున్నారు. తమకున్న పరిచయాలతో పోలీసు, సెబ్ అధికారులను దారిలోకి తెచ్చుకుని కార్యకలాపాలు నడిపిస్తున్నారు. దీంతో సరకు నిల్వ కేంద్రాల వైపు యంత్రాంగం కన్నెత్తి చూడడం లేదు.

## రాజీ పడడానికి లోక్ అదాలత్ చక్కని అవకాశంజూనియర్ సివిల్ జడ్జ్ శివరంజని



**హుస్నాబాద్ సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):** శనివారం హుస్నాబాద్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ ను జడ్జ్ శివరంజని నిర్వహించారు. ఈ సందర్భంగా కక్షిదారులనుద్దేశించి జడ్జ్ మాట్లాడుతూ రాజీ పడదగిన కేసులను కక్షిదారులు సులభతరంగా, వేగవంతంగా పరిష్కరించుకొని వ్యయ ప్రయాసలు తగ్గించుకోవడానికి లోక్ అదాలత్ చక్కని అవకాశం అని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో వాహనదారుల లైసెన్స్ లు కూడా రద్దు అవకాశం ఉందని ఇద్దరు కక్షిదారులు రాజీ పడితే కేసుల పరిష్కారం తొందరగా అవుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జడ్జిలు శివరంజని, కృష్ణ తేజ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిత్తారి రవీందర్, ఏజిపి కన్నుంజు రామకృష్ణ, ఏపీపీలు రవి కిరణ్, నాగరాజు, లోక్ అదాలత్ మెంబర్ జంగా విజయ, పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ బీజేపీ టిక్కెట్ కై మద్దెర్ల శ్యాంసుందర్ దరఖాస్తు



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ భారతీయ జనతా పార్టీ టికెట్ కోసం సీనియర్ బీజేపీ నాయకులు మద్దెర్ల శ్యాం సుందర్ శనివారం నాంపెల్లి లోని బీజేపీ స్టేట్ ఆఫీస్ లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు పెద్ద సంఖ్యలో బీజేపీ కార్యకర్తలతో కలసి శ్యాంసుందర్ నాంపెల్లి స్టేట్ బీజేపీ ఆఫీస్ కు వెళ్ళారు. ఈసందర్బంగా శ్యాంసుందర్ మీడియాతో మాట్లాడుతూ.... తన కొన్నేండ్లుగా బీజేపీలో కొనసాగుతూ, అటు పార్టీ అభివృద్ధికి, ఇటు ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా పాల్గొంటున్న తనకు టికెట్ వస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ సర్కార్ ఘోర ఓటమి పాలు కావడం ఖాయమన్నారు. ప్రజల దీవెనలతో బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు.

## కోనేటి భాస్కర్ కుటుంబాన్ని పరామర్శించిన గవ్వ వంశీధర్ రెడ్డి



**చిగురుమామిడి సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన కోనేటి భాస్కర్ గారు అనారోగ్యంతో గత వారం రోజుల క్రితం మరణించారు. శనివారం వారి కుటుంబ సభ్యులను ముదిమాణిక్యం లోని వారి నివాసంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కమిటీ సభ్యులు గవ్వ వంశీధర్ రెడ్డి పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని వారి మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు. కోనేటి భాస్కర్ చిన్న వయస్సులో చనిపోవడం బాధాకరమని భాస్కర్ మరణం వారి కుటుంబానికి తీరని లోటు అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మానసిక ధైర్యం ప్రసాదించాలని కోరారు. ఆయన వెంట కోనేటి రవీందర్ తదితరులు ఉన్నారు.

## అన్నోజిగూడలో ఉచిత వైద్య శిభిరం సక్సెస్ 425 మందికి వైద్య పరీక్షలు, మందులు అందజేత



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):** కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సీ.ఎస్.ఆర్. సహాకారంతో ఘట్ కేసర్ మండలం అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ లో జనహిత సేవాట్రస్ట్ ప్రతినిధులు ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. నారాయణ మల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన జనరల్ మెడిసన్, గైనకాలజీ, పీడియాట్రిక్స్, డెంటల్, ఆర్థోపెడిక్, డెర్మటాలజీ వైద్య నిపుణులు ఈసందర్భంగా 425 మంది పేషంట్లకు ఉచితంగా ఆర్.బీ.ఎస్, హెచ్.జీ, బీపీ, ఈసీజీ పరీక్షలు నిర్వహించి మందులను అందచేశారు. కార్యక్రమంలో జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు, వాలంటీర్లు పాల్గొన్నారు. ఉచిత వైద్య పరీక్షలతో పాటు మందులను అందచేసిన కోహెన్స్ లైఫ్ సైన్సెస్, జనహిత సేవా ట్రస్ట్ వారికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలి : టిపిటిఎఫ్




**జనగామ సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):** టిపిటిఎఫ్ జనగామ జిల్లా కమిటీ సమావేశం జనగామ లోని ఉమాపతి భవన్ లో జిల్లా అధ్యక్షులు బి. లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీ. శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హాజరై మాట్లాడుతూ.... ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న బదిలీలపై హైకోర్ట్ లో ఉన్న స్టే వెకేట్ చేయడంతో బదిలీలు పదోన్నతుల ప్రక్రియ తిరిగి ప్రారంభమైన నేపథ్యంలో విద్యాశాఖ అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి బదిలీలు పదోన్నతుల ప్రక్రియలో పారదర్శకత పాటించాలని అన్నారు. బదిలీల్లో తలెత్తిన అంశాల్లో విద్య శాఖ అధికారులు మరియు ఉపాధ్యాయ సంఘాల ద్వారా పరిష్కరించుకోవాలని చిన్న చిన్న అంశాలపై కోర్టును ఆశ్రయించకుండా బదిలీలు పదోన్నతుల ప్రక్రియకు ఉపాధ్యాయులందరు సహకరించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక బిల్లులు పెండింగులో ఉన్నాయని, వీటిని వెంటనే విడుదల చేసి జమ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్ ను నియమించాలని. మన ఊరు మన బడి స్కీమును రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. లక్ష్మయ్య, ఎన్.ఎన్. రాజు మాట్లాడుతూ.... ఉపాధ్యాయుల బదిలీల్లో ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను అప్రమత్తం చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారిని సంప్రదిస్తూ బదిలీల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా టిపిటిఎఫ్ కీలక భూమిక పోషిస్తుందని అన్నారు. పదోన్నతులు బదిలీలో ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్య తలెత్తినా జిల్లా నాయకులను సంప్రదించాలని అన్నారు. టిపిటిఎఫ్ గత నెలలో జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నా అనంతరం గత సంవత్సరం మే నెల నుండి సెప్టెంబర్ వరకు బకాయిలు విడుదలయ్యాయని మిగిలిన బకాయిలు కూడా వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా బాధ్యులు వజ్రయ్య, సత్యనారాయణ రెడ్డి, అంకుషావలి, సునంద, వెంకన్న, రాజేందర్, ప్రభాకర్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగ కల్పనే నా ప్రధాన లక్ష్యం

### - ఐటీ ఉద్యోగుల సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి డా. కల్వకుంట్ల సంజయ్

**కోరుట్ల సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):** కోరుట్ల ఐటీ కంపెనీలో అందుబాటులో ఉన్న కోరుట్ల నియోజకవర్గ ఐటీ ఉద్యోగులతో సమావేశం నిర్వహించిన డా.కల్వకుంట్ల సంజయ్ నియోజకవర్గంలోని యువతకి ఉద్యోగ కల్పనే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. ఇటీవల చాల మంది డిగ్రీ విద్యార్థులతో సమావేశాలు నిర్వహించి వారిని హైదరాబాద్ టీ-హబ్, వీ-హబ్ సందర్శనకు తీసుకెళ్లడం గొప్ప అనుభూతినిచ్చింది అని డా. సంజయ్ పేర్కొన్నారు. టీ-హబ్ సందర్శనకు వచ్చిన విద్యార్థులను చూస్తే ప్రతి ఒక్కరికి ఎదో సాధించాలనే తాపత్రయం, పట్టుదల ఉంది కానీ, పాపం వారికీ సరైన గైడన్స్ లేదనే అభిప్రాయం నాకొచ్చిందని, ఇక నుండి ఆలా ఉండదని ప్రతి ఒక్క విద్యార్థికి ఏ రంగంలో వారికి మక్కువ ఉన్న నన్ను సంప్రదిస్తే వారికీ అవసరమైన మేలు చేస్తానని అన్నారు. త్వరలో మరింత మంది విద్యార్థులని ఎడ్యుకేషన్ టూర్స్ కి తీసుకెళ్తాలని అన్నారు. ఐటీ ఉద్యోగాలు చేస్తున్న వారు ఇప్పుడు ఏ కోర్స్ లో డిమాండ్ ఉందొ బందువులకు మిత్రులకు సూచనలు ఇవ్వాలని వారికి ఉద్యోగ బాట చూపాలని కోరారు. కోరుట్లలో ఐటీ రంగం ఇప్పుడు ఒక కంపెనీతో మొదలైందని, త్వరలో మరింత విస్తరించే



బాధ్యత నాదని తెలిపారు. యువతకు విద్యారంగంలో తోడ్పాటు కావాలంటే నన్ను ఏ క్షణమైనా సంప్రదించొచ్చని , వీక్ ఎండ్స్లో ఇలాంటి సమావేశాలు మరిన్ని పెట్టుకొని కోరుట్ల యువతకు ఐటీ ఉద్యోగాలు, ఐటీ విస్తరణపై మీ సలహాలు సూచనలు ఇవ్వాలని వారిని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పవన్, పోతని ప్రవీణ్ పాల్గొన్నారు.

# వెల్దిలో హిరేబెనకల్ స్మారక శిల్పం డిస్కవర్ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి

**జనగామ సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):** భారతదేశంలోనే అరుదుగా కనిపించే ఆంగ్ల సి అక్షరాన్ని పోలిన స్మారక శిలను వెల్ది గ్రామం లో తొలిసారిగా గుర్తించినట్లు డిస్కవర్ మ్యన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి తెలిపారు.



జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామంలోని శివాలయంలో మూడు వేల ఏళ్ల కిందటి బృహద్ శిలాయుగ నిర్మాణాలలో లేదా వాటికి అనుబంధంగా కనిపించే స్మారక శిల్పాన్ని గుర్తించారు.ఈ శిల లేదా శిల్పాన్ని హనుమంతుడిగా వెల్ది గ్రామస్తులు పూజించడం విశేషం. ఇటువంటి శిల్పాలతో కూడిన నిర్మాణాలు కర్ణాటక రాష్ట్రం , గంగావతి తాలూకా , కొప్పల్ జిల్లాలోని హిరేబెనకల్ గ్రామంలో ఉన్న ఒక గుట్టపైన కనిపిస్తున్నాయి. ఇక్కడి బృహద్ శిలాయుగం నిర్మాణాలు ప్రపంచ ప్రసిద్ధి చెందినవి. హిరేబెనకల్ గ్రామస్తులు ఈ నిర్మాణాలు ఉన్న గుట్టల పైన దేవుడు నడుస్తాడని విశ్వసిస్తారు.వెల్ది గ్రామంలోని శివాలయం పక్కన పూర్వం బృహద్ శిలాయుగం స్మశాన వాటిక ఉన్నట్లు తెలుస్తుంది శివాలయం గోడకు ఆనుకొని రంధ్రము ఉన్న రాతి పలక ఉంది. రాతి పలకలతో స్వస్తికాకారంలో ఒక పెట్టె మాదిరిగా నిర్మించే సమాధులను గూడు సమాధులు అంటారు ఇందులో ఎక్కువగా తూర్పు వైపు ఉన్న రాతి పలకకు రంధ్రం ఉంటుంది. ఇలాంటి రాతి పలక ఉన్న సమాధులను "గవాక్షి ఉన్న గూడు సమాధి (%జఅర్ష్ర షప్ష్రాశీతే ష్ట్రశీశ్రీవ ఎబతీఱఖశ్రీ%) "అంటారు . వెల్దిలో ఇలాంటి గవాక్షి ఉన్న గూడు సమాధి ఉన్నట్లు ఇక్కడ రాతి పలక సాక్ష్యంగా ఉంది. డిస్కవర్మన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి గతంలో బచ్చన్నపేట , కొడకండ్ల స్టేషన్ ఘనపూర్ ,పాలకుర్తి మండలాల్లో గవాక్షి ఉన్న గూడు సమాధులను గుర్తించారు.జనగామ జిల్లా, కొడకండ్ల మండల కేంద్రంలో బయ్యన్న గుడిలో బృహ శిలాయుగం నాటి స్మారక శిల్పం బైరవుడిగా పూజలు అందుకుంటున్నది. తాజాగా వెల్ది గ్రామంలో సి రూపంలో ఉన్న చారిత్రిక శిల్పాన్ని హనుమాన్ గా పూజించడం వల్ల ప్రాచీన చరిత్రను భావితరాల వారికి తెలియజేసినట్లైంది. ఇక్కడి శివాలయం కాకతీయులనాటి నేలమట్టమైన 16 స్తంభాల రాతి దేవాలయం. ఆ నిర్మాణ శకలాలను ఉపయోగించి పునః నిర్మాణం చేశారు. అందులో భాగంగానే హనుమాన్ గుడి కూడా నిర్మాణం జరిగింది. ఈ విధంగానైనా వెల్ది గ్రామం తెలంగాణ ప్రాచీన చరిత్రకు సరికొత్త చారిత్రిక ఆధారాన్ని అందించిందని చెప్పవచ్చు. వెల్ది గ్రామంలో నవీన శిలా యుగం మొదలుకొని నేటి వరకు చరిత్ర నిలుపుకుంటూ వచ్చింది. చాళుక్యులనాటి జైన దేవాలయం శిథిలాలు, శిల్పాలు అక్కడక్కడ పడి ఉన్నాయి. పురావస్తు శాస్త్రవేత్తలు చరిత్రకారులు ఈ గ్రామాన్ని సందర్శిస్తే మరింత చరిత్ర తెలుసుకోవచ్చునని పరిశోధకుడు అభిప్రాయపడినాడు.

# ఉపాధ్యాయులు దేశ భవిష్యత్ నిర్మాతలు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్

**జమ్మికుంట సెప్టంబర్ 09 (ప్రజామంటలు):** ఉపాధ్యాయులకు సన్మానం చేయటం నా అదృష్టం. సమాజాన్ని తయారు చేసే వారిలో ఉపాధ్యాయులు ముందు వరసలో ఉంటారని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. శనివారం జమ్మికుంట లో జరిగిన ప్రైవేట్ టీచర్స్ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా కార్యక్రమం లో పాల్గొన్న ఎంఎల్సీ కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ....ప్రైవేట్ టీచర్స్ కి హెల్త్ కార్డ్స్ ఇవ్వాలనీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా. జనవరి 26, ఆగస్ట్ 15 లాగే సెప్టెంబర్ 05 ను ఘనంగా జరుపుకోవాలి అని అసెంబ్లీలో అడుగుతా. ఒక్క అవకాశం ఇవ్వండి హుజూరాబాద్ ను మరో సిద్దిపేట, సిరిసిల్ల, కరీంనగర్ లాగా అభివృద్ధి చేస్తా. జమ్మికుంట పట్టనంలో ఔటర్ రింగు రోడ్డు, అండర్ గ్రౌండ్ బ్రిడ్జి, పర్యాటక ప్రదేశంగా నాయిని చెరువు అభివృద్ధి నాయిని చెరువు పై కేబుల్ బ్రిడ్జి. కొత్త పోలీస్ స్టేషన్, ఎంపిడిఓ ఆఫీస్ లు టెంపుల్ సిటీ గా ఇళ్ళందకుంట మండలం. రాములవారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్త. హుజరాబాద్ ప్రాంతంలో మినీ కలెక్టరేట్ ఏర్పాటు. జమ్మికుంట,



హుజురాబాద్ లో అర్ అండ్ బి గెస్ట్ హౌస్. వావిలాల, చల్లూర్, శనిగరం మండలాలుగా చేస్తా. అద్భుతమైన స్పోర్ట్స్ స్టేడియాలు నిర్మాణం. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే వచ్చే ఎన్నికలలో ఓటు కూడా అడగను. సంక్షేమ పథకాల అమలు విషయంలో తెలంగాణ దేశంలోనే ముందు వరసలో ఉంది. కేసిఆర్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి అయితే హుజూరాబాద్ లో కూడా గులాబీ జెండా ఎగరాలి. హుజురాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి కావాలని ఎమ్మెల్యే కు పోటి చేస్తున్నా అన్నారు ఎంఎల్సీ కౌశిక్ రెడ్డి. హుజరాబాద్ లో నన్ను, కరీంనగర్ లో వినోద్ కుమార్ ను ఆశీర్వదించండి అన్నారు.

## ప్రజల పక్షాన నిలబడి కొట్లాడిన కవి 'కాళోజి'



**జనగామ సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):** ప్రజాకవి, పద్మవిభవిషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా స్థానిక జనగామ గ్రేయిన్ మార్కెట్ దగ్గర గల కాళోజి విగ్రహానికి పూలమాలవేసి జనగామ వివిధ సాహితీ సంస్థలు అంజలి ఘటించాయి. ప్రజల పక్షాన నిలబడి జీవితాంతం ప్రజాస్వామిక విలువల కోసం పోరాడిన కవి కాళోజి అని పలువురు కవులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కవులు కళాకారుల ఐక్యవేదిక కన్వీనర్ జి కృష్ణ, కవి హృదయం సాహిత్య వేదిక అధ్యక్షులు పెట్లోజు సోమేశ్వరాచారి, జరసం గౌరవాధ్యక్షులు పొట్టబత్తిని భాస్కర్, శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, చిలుమోజు సాయికిరణ్, కన్నారపు శివశంకర్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏదులాబాద్ లో ఉచిత మెగా మెడికల్ క్యాంపు 235 మందికి వైద్య పరీక్షలు, మందుల పంపిణీ



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సహాకారంతో శనివారం ఘట్ కేసర్ మండలం ఎదులాబాద్ ప్రభుత్వ హైస్కూల్ లో జనహిత సేవా ట్రస్ట్, బంజారాహిల్స్ లయన్స్ క్లబ్, ఎస్.హెచ్.ఈ.పీ.ఏ.ఆర్.డీ ప్రతినిధులు ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. అభయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన జనరల్ మెడిసన్, గైనకాలజీ, పీడియాట్రిక్స్, డెంటల్, ఆర్థోపెడిక్, ఆప్తాలమాలాజీ వైద్య నిపుణులు ఈసందర్బంగా 235 మంది పేషంట్లకు ఆర్.బీ.ఎస్, హెచ్.జీ, బీపీ, ఈసీజీ, తదితర వైద్య పరీక్షలను నిర్వహించి, అవసరమైన మందులను ఫ్రీగా అందచేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డాక్టర్ రొయ్యూరు సురేశ్, జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుని ఘనంగా సన్మానించిన హడుప్సా జిల్లా కార్యవర్గం



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ములుకనూర్ ఎస్ఆర్కే లో శనివారం హడుప్సా జిల్లా కార్యవర్గం గురు పూజోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార అవార్డు గ్రహీత కాశిరెడ్డి ఆదిరెడ్డిని జిల్లా శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు వర్ధమాన్ జనార్ధన్, ట్రెజరర్ శంకర్, తక్కల్లపల్లి బుచ్చిబాబులతో పాటు జిల్లా కార్యవర్గం, మండల బాధ్యులు బేరే యాదగిరి, అశోక్, సబర్మతి సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జనార్ధన్ మాట్లాడుతూ%ొా%. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందడం గర్వకారణం అన్నారు. గత 30 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తితో పాటు సామాజిక సేవలో పాలుపంచుకొనడం అభినందనీయమని కొనియాడారు.



రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుండి బీజేపి పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరుతూ శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు సమర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ డా. భోగ శ్రావణి

## కన్నుల పండువగా కాళోజీ జయంతి వేడుకలు



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):**
ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జక్కుల అనితా రమేష్ యాదవ్, జెడ్పిటిసి వంగ రవీందర్, ఎంపీడీవో లంకపల్లి భాస్కర్ కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాళోజీ జన్మదినాన్ని తెలంగాణ భాష దినోత్సవంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. కాళోజి ఆశయాలు కలకాలం నిలిచిపోవాలని ఆకాక్షించారు. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన వ్యక్తి కాళోజీ అని కొనియాడారు. జీవితాంతం పేదల పక్షాన నిలిచిన కవి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ సర్పంచ్ మాడుగుల ప్రెస్ కొమురయ్య, ఏపీవో కుమారస్వామి, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాజ హితులు పాత్రికేయులుమున్సిపల్ చైర్మన్ జమున



**జనగామ సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):**
సమాజంలో అన్ని వర్గాల హితం కోరేవారు పాత్రికేయులని, వారిని గౌరవించడం అభినందనీయం అని జనగామ మున్సిపల్ ఛైర్ పర్సన్ పోకల జమున అన్నారు. వాసవి వనితా గ్రేటర్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం బానాపురం ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సన్మానోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ మాధం శెట్టి వరూధిని అధ్యక్షతన జరిగిన సమావేశంలో జనగామ పట్టనానికి చెందిన 25 మంది పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. వాసవి వనితా గ్రేటర్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి కార్యక్రమ వ్యాఖ్యాత, విస్తరణ అధికారి డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ వివరించారు. సన్మాన గ్రహీతల పక్షాన స్పందించిన సీనియర్ జర్నలిస్టు కన్న పరశురాములు మాట్లాడుతూ వాసవి వనితా గ్రేటర్ క్లబ్ సభ్యుల సేవానిరతిని అభినందించారు. సేవా కార్యక్రమాలతో పాటు ఆచరించే కార్యక్రమాలలో భాగంగా పాత్రికేయుల సేవలను గుర్తిస్తు వారిని ప్రోత్సహించడం మీ ఔదార్యానికి నిదర్శనమని అన్నారు. పాత్రికేయులు సమాజ హితం కోరే విధంగా పనిచేసే వారిని సమాజం గుర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గంగిశెట్టి అనుజ, పుర ప్రముఖులు, పోకల లింగయ్య, పజ్జూరి గోపయ్య, జయహరి, మర్యాల అశోక్, నగబంది రవీందర్, బేజుగం బిక్ష పతి, పడకంటి రవీందర్, సంతోష్ పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీ నియామకం



**చిగురుమామిడి సెప్టెంబర్ 09(ప్రజామంటలు):**
బీసీ సంక్షేమ సంఘం చిగురుమామిడి మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ప్రకటించారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ ముదిరాజ్ నియామక పత్రం అందజేశారు. మండల అధ్యక్షులుగా శ్రీరామోజు రాజ్ కుమార్ (సుందరగిరి) ప్రధాన కార్యదర్శిగా పిల్లి తిరుపతి (నవాబుపేట) యువత విభాగం అధ్యక్షులుగా మోర ప్రవీణ్ (రేకొండ), ప్రధాన కార్యదర్శిగా గట్టు ప్రశాంత్ (గాగిరెడ్డిపల్లె) లను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వములో బీసీల హక్కుల సాధన కోసం, బిసిల అభ్యున్నతి కోసం కృషి చేస్తామన్నారు. తమ నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు నాగుల కనుకయ్య గౌడ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు యెన్నం ప్రకాష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, పెసరి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



జనగామ గీతాశ్రమం కృష్ణ మందిరం జనగామలో ఇస్కాన్ హరేకృష్ణ భక్త బృందం ఇస్కాన్ సంస్థ వ్యవస్థాపక ఆచార్యులు శ్రీల అభయ చరణారవింద భక్తి వేదాంత స్వామి ప్రభుపాదుల వారి 127వ ఘనంగా జన్మదిన వేడుకలు. పాల్గొన్న ఇస్కాన్ భక్తులు ధనుంజయ పండిత్ దాస్, శ్రీ సనాతన దాస్, విహెచ్పి ప్రధాన కార్యదర్శి బచ్చు బాలనారాయణ, రామకృష్ణ, కుమారస్వామి, రమేష్, రాజేష్.

## తెలంగాణ ఉద్యమ ప్రతిధ్వని 'కాళోజీ' ఎస్కేఎల్ఎన్ రావు బిఇడి కళాశాలలో కాళోజి జయంతి




**జగిత్యాల సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):**
శ్రీ ఎస్కేఎల్ఎన్ రావు ఉపాధ్యాయ శిక్షణ కళాశాల జగిత్యాలలో నేడు శనివారం పద్మవిభూషణ్ కాళోజీ నారాయణ రావు 109 వ జయంతిని పురస్కరించుకుని కళాశాల ఛాత్రోపాధ్యాయులు ఆధ్వర్యంలో కాళోజీ నారాయణ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ హర ఓం ప్రసాద్ మాట్లాడుతూ.... వీరి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవముగా జరుపుకోవడం చాలా సంతోషకరం. ఈ సందర్భంగా కాళోజీ మాటల్లో పుట్టుక చావులు మాత్రమే తనవి. బతుకంత దేశానిదిగా బతికిన మహనీయులు వీరు. తనదైన శైలిలో రాష్ట్ర సాధనకు అహర్నిశలు కృషి చేసిన కృషీవలురు. 'సాగి పోవుటే బ్రతుకు – ఆగిపోవుటే చావు' అని తెలంగాణ ప్రజలను మును ముందుకు సాగిపొమ్మని అన్నారు. నిరంతరం పోరాటాలతో త్రికరణ శుద్ధిగా మమేకమైన పరిపూర్ణ మానవుడు కాళోజీ, వీరిని కవిత, రచన, వచన, పద్యాలలో తీర్చదిద్దిన మహానుభావులు వీరి గురువు గార్లపాటి రాఘవ రెడ్డి అంటే అమితమైన గౌరవము, అభిమానము అని కాళోజీ చివరి రోజుల్లో గుర్తు చేసుకున్నారు. కాళోజీ రచించిన నా "గొడవ " గ్రంథం అద్వితీయమైనది, సమకాలీన, సామాజిక, రాజకీయ, ఆర్థిక , సాహిత్య , చరిత్ర , పరిణామనికి నిలువెత్తు నిదర్శనం, తెలంగాణ రాష్ట్రం సాధించాలనే ఆకాంక్ష, తొణికిసలాడుతుండగా తెలంగాణ భాషకు, యాస కు పెద్ద పీట వేసిన కాళోజీ మనందరి హృదయాల్లో నేటికి చిరస్మరణీయులు అని అన్నారు. ఇట్టి కార్య క్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, అధ్యాపకులు లక్ష్మీ, తుమ్మన పెల్లి రాజేంద్రప్రసాద్, రవి, శేఖర్, ఛాత్రోపాధ్యాయులు లిఖిత, అహల్య, అక్షిత, గంగ జల, పల్లవి, అనిత, శ్రుతి, అను దీప్తి, మౌనిక కవిత, భార్గవి, రమ్య, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ఏపీ సీఎం జగన్ దిష్టిబొమ్మ దగ్ధం




**కోరుట్ల సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులకు నిరసనగా కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను కోరుట్ల పట్టణం అయ్యప్పగుట్ట సమీపంలో దహనం చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ మానుక ప్రవీణ్ మాట్లాడుతూ.... చంద్రబాబు అక్రమ అరెస్టు ఖండిస్తూ చంద్రబాబు జోలికి వచ్చిన, తెలుగుదేశం పార్టీ జోలికి వచ్చిన జగన్ అంతం చూస్తామని హెచ్చరించారు. నిజామాబాద్ పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్ బాబు మాట్లాడుతూ.... నీతి నిజాయితీతో 40 సంవత్సరాలు రాజకీయం చేసిన చంద్రబాబు గారిని అక్రమ అరెస్టు చేస్తూ జగన్మోహన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని, ఇది జగన్ పతనానికి నాంది అన్నారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు గుజ్జుల రమేష్, మల్లాపూర్ మండల అధ్యక్షులు ఎండి సాదుల్లాహ్, మెట్పల్లి మండల అధ్యక్షులు జర్రిపోతుల చందు,కోరుట్ల పట్టణ అధ్యక్షులు ఎనుగందుల శ్రీనివాస్, నిజామాబాద్ పార్లమెంట్ కార్యదర్శి గజల్లీ రాజ గణేష్, స్టేట్ బీసీ సెక్రెటరీ పోతని సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి రఫీ యుద్దీన్, ఉపాధ్యక్షులు కట్టమహదేవ్ ,బాలే మారుతి ,మచ్చ లక్ష్మీపతి, వనపర్తి రమేష్, పాతర్ల విజయ్, సాధుమసుల నరహరి, ఎక్కల దేవి సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కాళోజీ విగ్రహం ఏర్పాటు చేయాలి

**- సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్ల ఆధ్వర్యంలో కాళోజీ జయంతి**

**- తెలంగాణ భాషా దినోత్సవం వేడుకలు 16 మంది కవులకు, తెలంగాణ ఉద్యమ కారులకు సన్మానాలు**

**జగిత్యాల సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):**
జగిత్యాల జిల్లా కేంద్రంలో కాళోజీ విగ్రహం ఏర్పాటు చేయాలని రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను తెలంగాణ పెన్షనర్స్, సీనియర్ సిటిజేన్స్ అసోసియేషన్లు కోరాయి.కాళోజీ జయంతి, తెలంగాణ భాషా దినోత్సవం వేడుకలు ఆయా సంఘాల కార్యాలయాల్లో ఆ సంఘాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో వేర్వేరుగా సంఘ ప్రతినిధులతో నిర్వహించారు. కాళోజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా 16 మంది కవులను రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ జి.ఆర్. దేశాయ్ సన్మానించగా, సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ 9 మంది తెలంగాణ ఉద్యమ కారులను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించడం, వరంగల్ లో వైద్య కళాశాలకు కాళోజీ పేరు పెట్టడం తెలంగాణ ప్రజలందరూ గర్వించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పెన్షనర్స్,సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి



విష్వనాథం, అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్ రావు, సీనియర్ న్యాయ వాది,జగిత్యాల పట్టణ సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు పి. సతీష్ రాజ్, కార్యదర్శి మానాల కిషన్, జిల్లా సంయుక్తంగా కార్యదర్శి వనమాల సత్యనారాయణ, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి. రాజేశ్వర్, ఎం.డి. యాకూబ్, ఎక్బాల్, బొబ్బాటి కరుణ, విజయలక్ష్మి, జిల్లా, మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఫోటో రైటప్ : తెలంగాణ ఉద్యమకారుడు జీ.ఆర్. దేశాయ్ ను సన్మానిస్తున్న హరి అశోక్ కుమార్

## విశ్వశాంతి హైస్కూల్ లో తెలుగు భాషా దినోత్సవం



**కోరుట్ల సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):**
కోరుట్ల పట్టణంలోని బురుజు వద్ద గల విశ్వశాంతి హై స్కూల్లో కాలోజి నారాయణ రావు జయంతిసందర్భంగా సెప్టెంబర్ 9న తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బ్రహ్మన్న గారి శంకర్ శర్మ, ప్రిన్సిపాల్ చీటీ సత్యం రావు లు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా కవి తెలుగు, ఉర్దూ, మరాటి భాషలలో ఎన్నో రచనలు చేశాడని ఈయన రజాకార్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడని కొనియాడారు. వారి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలుగు భాష లో ఉన్న పదాలు ఇంకా ఏ భాషలో కూడా మనకు కనిపించవని దేశ భాషలందు తెలుగు లెస్స అని తెలిపారు. అమ్మ అనే పిలుపులో ఎంత తియ్యదనం ఉందొ తెలుగు భాషలో కూడా అంతే తియ్యదనం ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా టీడీపీ నేతల ఆందోళన



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):**
మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అద్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసన గా శనివారం వారసిగూడా చౌరస్థాలో రాస్తారోకో చేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. సైకోలా తయారైన ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి నిరంకుశ వైఖరి నశించాలి అంటూ నినాదాలు చేశారు. వారాసిగూడ పోలీసులు ఆందోళన చేస్తున్న టీడీపీ నాయకులను అరెస్ట్ చేసి వారాసిగూడ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆందోళనలో సికింద్రాబాద్ సెగ్మెంట్ పార్టీ ఇంచార్జీ వల్లారపు శ్రీనివాస్ కుమార్, డివిజన్ల పార్టీ నాయకులు ప్రవీణ్, విజయ్, శశిరేఖ, పొట్టి శ్రీను, వెంకటస్వామి, చిరంజీవి, శ్రీనివాస్, మురళీకృష్ణ పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో అన్నప్రసాద వితరణ



**జనగామ సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):**
లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ,లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్య, లయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీసాయి, క్లబ్బులు సంయుక్తంగా జనగామ లో కోర్టు శనివారం జాతీయ లోక్ అదాలత్ కు హాజరైన కక్షి దారులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ లోని జిల్లా జడ్జి డి రవీంద్ర శర్మ, సి. విక్రమ్ సీనియర్ సివిల్ జడ్జి , సెక్రెటరీ, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ జనగామ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ స్టేషన్ ఘనపూర్ %వా% శ్రీనివాస్ రావు జనగామ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఇ. శ్రీనివాస్ యాదవ్, లయన్స్ జిల్లా సర్వీసెస్ ఛైర్మన్ ప్రసాద్ రావు చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభించారు. సుమారు 400 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమ నిర్వాహకులు లయన్స్ జోన్ చైర్మన్ జైన రమేష్, క్లబ్ అధ్యక్షులు అంబటి రాజయ్య, రవి నాయక్, రీజియన్ చైర్మన్స్ రాజశేఖర్ రెడ్డి, రాపాక విజయ్, లయన్స్ పెద్దలు పజ్జూరి గోపయ్య, ప్రతాప్ రెడ్డి, సిద్దిమల్లయ్య, నరేందర్, నల్ల యాదగిరి, రఘు శ్రీ భాష్యం, తిరుమల్ రెడ్డి పాల్గొన్నారు.

## మాచర్ల నియోజకవర్గ అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 09 (ప్రజామంటలు):**
మండల కేంద్రానికి చెందిన బిజెపి హనుమకొండ జిల్లా కార్యదర్శి "మాచర్ల" కుమారస్వామి గౌడ్ హుస్నాబాద్ "నియోజకవర్గం" బిజెపి అభ్యర్థిత్వం కోసం రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, జిల్లా ఇంచార్జి శ్రీ మురళీధర్ గౌడ్ లకు దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు దేశిని సదానందం గౌడ్, జయంతి లాల్, కొండి జితేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గండ్రాతి శ్రీనివాస్, భీమదేవరపల్లి మండల అధ్యక్షుడు పృథ్వీరాజ్ గౌడ్, ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు కుడితాటి చిరంజీవి, జిల్లా అధికార ప్రతినిధి శోభన్, మధుకర్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా కేంద్రానికి మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మెన్ ఇంపియాజ్ ఇషాక్ కి ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమాం

# మిర్చి రైతు కంట కారం



గుంటూరు : గుంటూరు మిర్చి యార్డులో ధరలు తగ్గుముఖం పట్టాయి. ఇటీవల అకాల వర్షాలతో తడిసిన మిర్చి యార్డుకు వస్తుందని, నాణ్యత తగ్గిందని, తేమ శాతం ఎక్కువగా ఉంటుందని వ్యాపారులు చెబుతున్నారు. గుంటూరు, పల్నాడు, ప్రకాశం, కర్నూలు, ఎన్‌టిఆర్ జిల్లాల నుంచి సరుకు వస్తుంది. వాస్తవంగా వర్షాల వల్ల ఇబ్బందులు వచ్చినా రైతులు చాలా వరకు జాగ్రత్తలు పాటించి మిర్చి తడవకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అయినా కొన్నిచోట్ల టార్ఫాలిన్ పట్టాలు ఏర్పాటు చేసినా అధికవర్షాలు కురిసిన ప్రదేశాల్లో కల్లాల్లో మిర్చి తడిసింది. మిర్చిపైరుపైన ఉన్న కాయలు తడిసిపోవడం వల్ల నాణ్యత దెబ్బతిందని చెబుతున్నారు. మిర్చికి మంచి రేటు వుందని భావించి అధికంగా పెట్టుబడిపెట్టిన రైతులకు అకాల వర్షాలు కోలుకోలేని విధంగా దెబ్బతీశాయి. గుంటూరు, పల్నాడు జిల్లాలోని ప్రత్తిపాడు, సత్తెనపల్లి, చిలకలూరిపేట, తాడికొండ, గురజాల, వినుకొండ, మాచర్ల తదితర ప్రాంతాల్లో అకాల వర్షాల దాటికి మిర్చి పంటకు నష్టం వాటిల్లింది. పూర్తిస్థాయిలో అప్పుడే వర్షాలకు దెబ్బతిన్న సరుకు రాకపోయినా వ్యాపారులు ముందుగానే సిండికేటై ధరలను తగ్గిస్తున్నారనే విమర్శలున్నాయి. అకాల వర్షాలు వారం రోజులుగా కొనసాగుతున్నాయి. నిత్యం ఎదో ఒక ప్రాంతంలో ఒక మోస్తరు నుంచిభారీ వర్షం కురుస్తోంది. దీంతో మిర్చి రైతులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. గుంటూరు యార్డుకు 92,254 టిక్కీలు రాగా పాతనిల్వలతో కలిపి 89,659 టిక్కీలు అమ్ముడుపోయాయి. ఇంకా 82,011 టిక్కీలు నిల్వ ఉన్నాయి. గత వారం కంటే కొన్ని వెరైటీలకు ధరలు తగ్గగా మరికొన్ని వెరైటీల ధరలు నిలకడగా ఉన్నాయి. 334 రకం కనిష్ట ధర క్వింటాళ్ రూ.9 వేలు, గరిష్ట ధర రూ.24 వేలు, నెంబరు 5 రకం కనిష్ట ధర రూ.11,500, గరిష్ఠం రూ.23,500 ధర కాగా, 273 రకం కనిష్ఠం రూ.10,500, గరిష్ఠం రూ.22 వేలు, 341 రకం కనిష్టం రూ.10 వేలు, గరిష్టం రూ.24,500, 4884 రకం కనిష్టం రూ.10 వేలు, గరిష్టం రూ.20,500, సూపర్ 10 రకం కనిష్టం రూ.18 వేలు, గరిష్టం రూ.22 వేలు ధరలు లభించాయని యార్డు అధికారులు వెల్లడించారు. మేలు రకాలైన తేజ క్వింటాళ్ కనిష్టం రూ.9 వేలు, గరిష్టం రూ.24 వేలు, బాడిగ రకం కనిష్టం రూ.11,500, గరిష్టం రూ.27 వేలు, దేవనూరు డీలక్సు కనిష్టం రూ.13 వేలు, గరిష్టం రూ.23,500 లభించాయి. గత వారంలో కంటే పలు వెరయిటీల్లో క్వింటాలుకు రూ.వెయ్యి నుంచి రూ.2వేల వరకు తగ్గాయి. ఈ ధరలు మరింత తగ్గుతాయని వ్యాపారులు చెబుతున్నారు. కారం కోసం వినియోగించే మిర్చి డ్రై అయి ఉండాలని, నాణ్యతగా ఉండాలని అంటున్నారు.

# బ్రూణ హత్యలను సంపూర్ణంగా నివారిద్దాం





ఆదోని:సమాజంలో లింగ అసమానతలకు కారణమవుతున్న లింగ నిర్ధారణ, బ్రూణ హత్యలను సంపూర్ణంగా నివారించేందుకు కృషి చేద్దామని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. పిసిపిఎన్‌డిటి చట్టంపై సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్కానింగ్ సెంటర్ల యాజమాన్యం, గైనకాలజిస్ట్ వైద్యులకు డీఎస్పీ వినోద్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సత్యవతితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తల్లిదండ్రుల ఆలోచన విధానంలో మార్పులు తీసుకురావడం ద్వారానే బ్రూణ హత్యలను నివారించగలమని తెలిపారు. రానున్న రోజుల్లో గర్భస్థ శిశువులపై లింగ వివక్షకు వ్యతిరేకంగా, పిసిపిఎన్‌డిటి చట్టంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ కేంద్రాలపై సమాచారం అందించిన వారికి నగదు బహుమతి అందిస్తామని తెలిపారు. పిసిపిఎన్‌డిటి చట్టం ప్రకారం స్కానింగ్ కేంద్రాలపై కచ్చితమైన సమాచారం అందించిన వారికి రూ.లక్ష వరకు బహుమతి అందించే అవకాశం ఉందన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ పిసిపిఎన్‌డిటి చట్టాన్ని ఉల్లంఘిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని వైద్యాధికారులను ఆదేశించారు. అనంతరం స్కానింగ్ సెంటర్ల లైసెన్స్, రెన్యువల్, సిబ్బంది నమోదు వివరాలు తదితర రికార్డులను తనిఖీ చేసి పిసిపిఎన్‌డిటి చట్టం అవగాహన గోడపత్రికను విడుదల చేశారు. ఏరియా ఆస్పత్రి డాక్టర్ పద్మ కుమార్, ఎంసిహెచ్ ఆస్పత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ సుజాత, టూటైన్ సిఐ శ్రీనివాస్ నాయక్, జిల్లా మానిటరింగ్ కన్సల్టెంట్ సుమలత పాల్గొన్నారు.

# ఈ రహదారికి మోక్షమెప్పుడు?



చీరాల :ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒంగోలు మండలం త్రోవగుంట నుంచి కృష్ణా జిల్లా దిగుమర్రు వరకు జాతీయ రహదారిని విస్తరించారు. ఈక్రమంలో మలుపులు లేని రహదారిని గ్రామాల బయట నుంచి రోడ్డు నిర్మించారు. ఈ సమయంలో త్రోవగుంట, మద్దిరాలపాడు, చదలవాడ, ఉప్పుగుండూరు, చినగంజాం, కడవకుదురు, పందిళ్లపల్లి, ఈపురుపాలెం ప్రాంతంలో గతంలో జాతీయ రహదారి కింద ఉన్న సుమారు 22 కిలోమీటర్ల మేర మిగిలిన ఈ రోడ్ల నిర్వహణ బాధ్యత ఆర్అండ్‌బీకి అప్పగించారు. ఒంగోలు, చీరాల రహదారులను ఆర్అండ్‌బీకి మూడేళ్ల క్రితం ఎన్‌హెచ్ అధికారులు బదిలీ చేసినా ఇప్పటికీ వాటి రూపురేఖలు మారలేదు. రహదారులు అధ్వానంగా మారడంతో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోందని వాహన చోదకులు వాపోతున్నారు. ఈ రహదారులను బాగు చేసేందుకు రూ.16 కోట్లతో అంచనాలు రూపొందించి జాతీయ రహదారి అధికారులకు పంపారు. అయినా నిధులు మంజూరు కాలేదు. దీనిపై ఆర్అండ్‌బీ అధికారులు వీరితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నా వారి నుంచి స్పందన కానరాలేదు. ఈలోగా రేట్లు మారిపోవడంతో మరలా కొత్తగా రూ.19.8 కోట్లతో తిరిగి అంచనాలు తయారు చేసి పంపారు. ఇవి పంపి కూడా ఏడాదిపైనే గడుస్తోంది. అయినా నిధులు మంజురు కాలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిధులు మంజూరుకు చర్యలు చేపట్టి రోడ్లు మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ రహదారులు బాగు చేసేందుకు ఇప్పటి వరకు రెండుసార్లు అంచనాలు తయారు చేసి ఎన్‌హెచ్ అధికారులకు పంపాం. అయినా నిధులు మంజూరు కాలేదు. ఈపురుపాలెం కొత్త కాలువ వంతెనకు ముందు రోడ్డు బాగా దెబ్బతింది. దీన్ని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తాత్కాలికంగా వాహనదారులకు ఇబ్బంది లేకుండా బాగుచేశాం. ఇది జరిగి కూడా ఆరు నెలలపైగా అవుతుంది. నిధులు మంజూరైతే వెంటనే రోడ్డును పునర్నిర్మించేందుకు చర్యలు చేపడతాం.

# ఇబ్బందుల్లో బాధిత కుటుంబాలు



పాలకొల్లు,: గత ప్రభుత్వ హయాంలో ఎవరైనా చనిపోతే అదే రోజు మట్టి ఖర్చుల పేరిట రూ.5 వేలు అందించేవారు.తర్వాత రెండు వారాల్లోపు మిగిలిన మొత్తం చెక్కు రూపంలో అందించేవారు. ప్రస్తుతం అవేమీ లేకపోగా ఖాతాలో సొమ్ములు జమచేయడంలో తీవ్ర జాప్యం నెలకొంటోంది. చనిపోయిన వారందరికీ వారి అర్హతను బట్టి మూడు నాలుగు నెలలకోసారి బడ్జెట్ విడుదల చేసి జమ చేస్తుండటం పేదలకు ఇబ్బందిగా మారింది. ప్రమాదాల బారినపడి మృతి చెందిన వారి విషయంలో మరీ ఆలస్యమవుతోందని క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది. జిల్లా వ్యాప్తంగా గత జూన్ నుంచి ప్రస్తుతం వరకు మొత్తం 885 బాధిత కుటుంబాలకు బీమా చెల్లించాల్సి ఉండగా.. నేటి వరకు కేవలం 312 కుటుంబాలకే సొమ్ము అందిందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. యలమంచిలికి చెందిన 40 ఏళ్ల మహిళ జనవరిలో అనారోగ్యంతో మృతి చెందారు. మధ్యతరగతికి చెందిన ఈమె కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ.లక్ష బీమా అందాల్సి ఉంది. రెండు నెలలు గడిచినా నేటికీ పైసా జమ కాలేదు. అధికారులను అడిగితే మూడు నెలలు పడుతుందని చెబుతున్నారని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. పెనుగొండ మండలం సిద్ధాంతానికి చెందిన 50 ఏళ్ల వ్యక్తి విషయంలోనూ ఇలాగే జరిగింది. ఈ చిత్రంలో కనిపిస్తున్న పూరిల్లు పెనుగొండ మండలం ములపర్రు శివారు సీతారాముని చెరువుకు చెందిన కాకర శ్రీను కుటుంబానికి చెందింది. శ్రీను (45) అనారోగ్యంతో 2022 డిసెంబరు 7న మృతి చెందారు. ఇంటి యజమాని ఆకస్మికంగా చనిపోవడంతో ఆ కుటుంబం ఇబ్బందుల్లో పడింది. ఆయన భార్య ఉపాధి నిమిత్తం గల్ఫ్‌నకు వెళ్లగా ఇంటర్ చదువుతున్న కుమార్తె చదువు మధ్యలో నిలిచిపోయింది. ఇదంతా జరిగి మూడు నెలలు దాటినా నేటికీ ప్రభుత్వం నుంచి బీమా సొమ్ము విడుదల కాలేదు. కుటుంబ యజమాని మృతి చెందితే ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనేది బీమా ఉద్దేశం. కానీ అటువంటి వారిని కోల్పోయిన పేద కుటుంబాలు అంత్యక్రియల ఖర్చులకూ అప్పు చేయాల్సి వస్తోంది. కుటుంబ యజమాని లేక.. తర్వాత అవసరాలను తీర్చుకునే పరిస్థితి లేక పేద, మధ్య తరగతి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నీఇన్నీ కావు. అప్పులు తెచ్చి కార్యక్రమాలు నిర్వహించిన కుటుంబాలు బీమా సొమ్ము విడుదలయ్యాక తీర్చడానికి నిత్యం ఎదురుచూడాల్సిన దుస్థితి కొనసాగుతోంది. ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక వయోపరిమితిని 50 ఏళ్లకు కుదించడంతో చాలా కుటుంబాలు బీమా సదుపాయాన్ని కోల్పోతున్నాయి.

# మిగులు పేరుతో దోపిడీ



అమరావతి:గత నెల బాపులపాడు మండలంలో పోలవరం కుడికాలువ గట్టుపై 110వ కిలోమీటరు వద్ద మట్టి తవ్వకాలు జరుగుతున్న విషయాన్ని 'ఈనాడు' ఈఈ దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఇచ్చిన వివరణ ఇది. అక్కడ 110 కి.మీ. నుంచి 121 కి.మీ వరకు కొన్ని లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వేశారు. అయినా చర్యలు లేవు. ఈ అనుమతి పత్రం చూశారా..! ఇది తాజాగా జారీ చేసిన అనుమతి (వర్క్ ఆర్డర్) పత్రం. పోలవరం ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు కె.శ్రీనివాసరావు జారీ చేశారు. గతంలో (2022లో) ఒప్పందం కుదిరిన తవ్వకానికి సంబంధించి మిగిలిన 4,500 ఘనపు మీటర్ల మట్టి తవ్వకాలకు అనుమతి జారీ చేశారు. ఈ మట్టిని ఈ నెల 27 నుంచి వచ్చే నెల రెండో తేదీ వరకు తవ్వకాలు, రవాణా చేసుకోవచ్చు. ఎక్కడి నుంచి ఎక్కడికి అనే ప్రశ్నలు తలెత్తవు. ఏపీఐఐసీ పనులకు సంబంధించి ఈ తవ్వకాలకు అనుమతి ఇచ్చారు. వాస్తవానికి ఏపీఐఐసీకి సొంత పనులే లేవు. ప్రస్తుతం విజయవాడలో అంబేద్కర్ స్మృతివనం నిర్మాణం చేస్తోంది. దానికి మట్టి అవసరం లేదు. అసలు పోలవరం కట్టలపై మట్టి తవ్వకాలకు అనుమతి ఇవ్వలేదంటూ.. మిగులు తవ్వకాల పేరుతో అరాచకాలకు పాల్పడుతున్నారు. పేరుకే ఈ అనుమతి పత్రం. ఎవరైనా అడ్డగిస్తే ఈ అనుమతి పత్రం చూపిస్తున్నారు. కానీ ఇష్టానుసారం తవ్వకాలు జరుగుతున్నాయి. లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి ఎత్తుకెళ్లారు. ఇటీవల నిర్మాణం చేసిన జాతీయ రహదారి పక్కన వేసిన ఓ ప్రైవేటు వెంచర్‌కు, గుంటూరు ప్రాంతానికి ఈ మట్టి లారీల్లో తరలిపోతోంది. ఒకటి కాదు రెండు వందల టిప్పర్లు తిరుగుతున్నాయి. మట్టి తరలింపును అడ్డుకున్న బీబీగూడెం గ్రామస్థులపై ఎదురుదాడికి దిగారు. కనీసం పోలీసులు కానీ అధికారులు కానీ అటువైపు కన్నెత్తి చూడలేదు. పోలవరం కట్టల తవ్వకాలపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ సమయంలోనూ అడ్డూఅదుపూ లేకుండా తవ్వకాలకు పాల్పడుతున్నారు. బాపులపాడు మండలం పోలవరం కుడికాలువ 110 కిలోమీటరు నుంచి 121 కిలోమీటరు మధ్య లక్షల ఘనపు మీటర్ల మట్టి తవ్వేశారు. అధికార పార్టీ ఎమ్మెల్యే బినామీ ఒకరు విజయవాడ నగర శివారులో వేస్తున్న వెంచర్లకు ఈ మట్టి తరలిపోయింది. అధికారులు అడిగితే మాత్రం జగనన్న లేఔట్ మట్టి తవ్వకాలకంటూ సమాధానం ఇస్తున్నారు. వాహనాలకు సైతం ప్రభుత్వ పనులకు తరలింపు అంటూ స్టిక్కర్లు అంటిస్తున్నారు. 'పోలవరం కుడికాలువ కట్టపై మట్టి తవ్వకాలకు ఒక్క అనుమతి కూడా ఇవ్వలేదు. గతంలో ఇచ్చిన అనుమతులకు గడువు ముగిసింది. ప్రస్తుతం కొన్ని దరఖాస్తులు పరిశీలనలోనే ఉన్నాయి. కానీ ఎక్కడా అనుమతులు ఇవ్వలేదు. ఎక్కడ మట్టి తవ్వకాలు జరిగినా... అవి అనధికారమే.. అక్రమ తవ్వకాలే. వెంటనే వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటాం' అని స్వయంగా పోలవరం ప్రాజెక్టు ఈఈ చెప్పినా ఎక్కడా తవ్వకాలు ఆగలేదనడానికి బీబీగూడెం సంఘటన నిదర్శనంగా మారింది. రాజకీయ ఒత్తిడితోనో.. లేక కమీషన్ల వల్లనో అధికారులు మౌనంగా ఉంటున్నారు. కొన్ని అనుమతి పత్రాలు జారీ చేస్తున్నారు. కొన్ని బోగస్‌వి పుట్టుకొస్తున్నాయి. వాటిపై విచారణ ఉండటం లేదు. కనీసం తనిఖీలు, కేసులు ఉండటం లేదు. చాలా వరకు పోలవరం కుడి కాలువ బలహీన పడింది. నిబంధనల ప్రకారం క్యూబిక్ మీటరుకు రూ.45 రాయల్టీని గనుల శాఖకు, రూ.90 చొప్పున జలవనరుల శాఖకు చెల్లించాల్సి ఉంది. అక్రమ తవ్వకాల వల్ల ప్రభుత్వ ఖజానా నష్టపోవడమే కాకుండా.. పోలవరం కట్టలు బలహీనంగా మారుతున్నాయి. దీనిపై మరోసారి ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు శ్రీనివాసరావును వివరణ కోరేందుకు ప్రయత్నించగా.. ఆయన స్పందించేందుకు నిరాకరించారు.

# 'పరిహారం ఇవ్వకపోతే పొలాలు వెనక్కి ఇచ్చేయండి'



హనుమాన్‌జంక్షన్,: 'ఏడేళ్లుగా పోరాటం చేస్తున్నా పరిహారం విషయం ఎటూ తేల్చడం లేదు.. ఇస్తే తక్షణం చెల్లించండి.. లేకుంటే మా భూములు వెనక్కు ఇచ్చేయండంటూ' మల్లవల్లి ఏపీఐఐసీ పారిశ్రామికవాడ నిర్వాసితులు డిమాండ్ చేశారు. పరిహారం కోసం నెల రోజులుగా వీరు చేపట్టిన ఆందోళనలో భాగంగా బుధవారం తహసీల్దార్ కార్యాలయాన్ని మరోసారి ముట్టడించారు. కార్యాలయ ప్రధాన ద్వారం ఎదుట బైఠాయించి నినాదాలు చేశారు. పదే పదే సమావేశాలు, చర్చలంటూ అధికారులు కాలయాపన చేయడంపై మండిపడ్డారు. పరిహారం విషయంపై స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఇక్కడ్నుంచి కదిలేది లేదంటూ నిర్వాసితుల సంఘం నాయకుడు పంతం కామరాజు, చిన్నాల ప్రసాద్ ఆధ్వర్యంలో భీష్మించారు. నెల రోజుల నుంచి పారిశ్రామికవాడలోనే శిబిరం ఏర్పాటు చేసుకుని, అక్కడే వంటావార్పు నిర్వహిస్తున్నామని, రైతులంతా పనులు మానుకుని మరీ ఉద్యమం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సై వాసా వెంకటేశ్వరరావు నిర్వాసిత నాయకులతో చర్చలు జరిపారు. తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో ఫోన్‌లో మాట్లాడారు. శుక్రవారం సమావేశమవుదామని తహసీల్దార్ చెప్పడంతో మొదట నిరాకరించిన ఆందోళనకారులు, ఎస్సై నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు. పారిశ్రామికవాడలో మాత్రం శిబిరం కొనసాగుతుందని తేల్చి చెప్పారు.

# కొబ్బరి మార్కెట్ డీలా..



అంబాజీపేట: కొబ్బరిసాగు కర్షకులకు కన్నీరు తెప్పిస్తోంది. మార్కెట్‌లో ధరలు పడిపోయాయి. సాధారణంగా పండగలు, పర్వదినాలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు కొబ్బరి మార్కెట్‌కు గట్టి బంధం ఉంటుంది. పండగల వేళ కొబ్బరి కాయల ధరలు బాగా పెరుగుతాయి. అందుకే ఈ ప్రాంత రైతులు పండగలు వచ్చేసరికి కొబ్బరి కాయలను నిల్వ చేసుకుంటారు. ఈసారి కొబ్బరి మార్కెట్‌లో ప్రతికూల పరిస్థితులు రావడంతో ధరలుపెరగడం అటుంచి మరింత దిగజారాయి. పొరుగు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటక ప్రభావం జిల్లా కొబ్బరి మార్కెట్‌పై పడింది. ఆయా రాష్ట్రాల కొబ్బరి కాయలను కొనుగోలు చేసేందుకు ఇతర రాష్ట్రాల వర్తకులు ఇష్టపడటంతో వాటికి ప్రస్తుతం డిమాండు ఏర్పడింది. దీంతో జిల్లాలోని కాయలకు ఆర్డర్లు ఇచ్చి కొనుగోలు చేసేందుకు ఇతర రాష్ట్రాల వ్యాపారులు ముందుకు రావడం లేదు.కలిసిరాని పండగలు: ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటివరకు వచ్చిన ఏ పండగకు కూడా మార్కెట్‌లో ఆశించిన ధర రాలేదు. ప్రధానంగా సంక్రాంతి తరవాత వచ్చే మహాశివరాత్రికి కొబ్బరి మార్కెట్‌లో ధరలు ఆశాజనకంగా ఉంటాయి. అయినప్పటికీ ఈ శివరాత్రికి ధరలు పెరగలేదు. దేశవ్యాప్తంగా జరిగే శ్రీరామనవమికి కొబ్బరి కాయల ధరలు హెచ్చుఅవుతాయని ఆశించిన రైతులకు నిరాశే మిగిలింది. ఇప్పటికే పండగ ఖరీదులు అయిపోయినట్లు రైతులు, వర్తకులు చెబుతున్నారు. అయినప్పటికీ కొబ్బరి మార్కెట్‌లో ధరలు ఏ మాత్రం పెరగలేదు. రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లకు ఎక్కువ ఎగుమతులు జరిగేవి. ప్రస్తుతం ఆయా రాష్ట్రాలకు నామమాత్రంగానే ఎగుమతులు జరుగుతున్నాయి. గత నెలలో వెయ్యి కొబ్బరికాయలు (పచ్చికాయలు) రూ.8,500–రూ.9,000 ధర .ఆదే ఇప్పుడు రూ.7,500– రూ.8,000లు ఉంది. అలాగే కొత్త కొబ్బరి రూ.9,000 నుంచి రూ.8, 000లకు దిగజారింది. కురిడీ కొబ్బరికాయలు పాతవి గండేరా రకం వెయ్యింటికీ రూ.13,000 నుంచి రూ.12,000లకు పడిపోయాయి.

# సాంకేతిక పద్ధతిలో చెత్త సమస్యకు పరిష్కారం



కొవ్వూరు:సాంకేతిక పద్ధతిలో దీర్ఘకాలికంగా పేరుకుపోయిన చెత్త సమస్యను పరిష్కరిస్తున్నామని కలెక్టర్ కె.మాధవీలత అన్నారు. కొవ్వూరు పట్టణ పరిధి కాటన్ విగ్రహం సమీపంలో లెగసీ వేస్ట్ మేనేజ్‌మెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను ఆమె పరిశీలించారు. చెత్తను శుద్ధి చేసే పనులను పర్యవేక్షించి గుత్తేదారులు, అధికారులకు సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ఏళ్ల నుంచి పేరుకుపోయిన చెత్తను శుద్ధి సిమెంటు కర్మాగారాలకు తరలిస్తారన్నారు. తరుణ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సంస్థతో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చేసుకున్న ఒప్పందం మేరకు చెత్తను వేరు చేసే ప్రక్రియ సాగుతోందన్నారు. యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించేలా శ్రద్ధ చూపాలని కమిషనర్ బి.శ్రీకాంత్‌కు సూచించారు. చెత్త పూర్తిగా తొలగించిన తర్వాత ఈ ప్రదేశంలో మోడల్ పోలీస్‌స్టేషన్, సబ్ పోలీస్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఆర్డీవో ఎస్.మల్లిబాబు, ఏఈలు కిషోర్, సుమంత్, సిబ్బంది పాల్గొన్నారు. వి.ఎల్.పురం(రాజమహేంద్రవరం): జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఇసుక రీచ్‌లకు అనుమతులు జారీ చేయాలని కలెక్టర్ మాధవీలత సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి సాండ్ కమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే సమావేశం నాటికి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఇసుక రీచ్‌లకు అనుమతులు జారీ చేయాలన్నారు. కొవ్వూరు డివిజన్‌లో రెండు రీచ్‌లకు అనుమతి వచ్చిందన్నారు. జిల్లాలో గుర్తించిన 39 రీచ్‌లకు సంబంధించి పూర్తిస్థాయి నివేదిక సిద్ధం చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లాలోని ఏడు రీచ్‌లలో 82,548 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నట్లు అధికారులు వివరించారు. గత సమావేశంలో నిర్ణయం మేరకు పందలపర్రు, జీడి గుంట, కుమారదేవం ఇసుక రీచ్‌లకు అనుమతులు ఇచ్చామన్నారు.

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com